News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK చంద్రకాంత్ NEWS
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :135 | ఖమ్మం | సోమవారం, జూన్ 30, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad


# పసుపు బోర్డు ఏర్పాటుతో...
# నిజామాబాద్ కు అంతర్జాతీయ గుర్తింపు

- రేవంత్‌నుద్దేశించి అమిత్‌షా వ్యాఖ్య
- కొందరు కాంగ్రెస్ వాళ్లు శాంతిచర్చలు అంటున్నారు
- మావోయిస్టుల చేతిలో ప్రాణాలొదిలిన ఆదివాసీ కుటుంబాలకు ఏం చెబుతారు?
- 2026 మార్చి నాటికి నక్సలిజాన్ని తుదముట్టిస్తాం
- భారాస హయాంలో భారీ అవినీతి... అయినా కేసులేవి
- నిజామాబాద్‌లో కేంద్ర హెూంమంత్రి
- జాతీయ పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభం

ఇందూరు (నిజామాబాద్)లో పండించిన పసుపును విదేశాలకు ఎగుమతి చేసి విశ్వవ్యాప్తం చేస్తామని కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా చెప్పారు. జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు ద్వారా రైతుల నాలుగు దశాబ్దాల కలను ప్రధాని మోదీ సాకారం చేశారన్నారు. మావోయిస్టులు ఆయుధాలు విడిచి జనజీవన స్రవంతిలో కలవాలంటూ హితవు పలికారు. 2026 మార్చి నాటికి నక్సలిజాన్ని తుదముట్టిస్తామని పునరుద్ఘాటించారు. రాష్ట్రాన్ని మావోయిస్టులకు అడ్డాగా మార్చొద్దని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. నిజామాబాద్‌లో ఆదివారం జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని అమిత్‌షా ప్రారంభించారు. అనంతరం స్థానిక పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన కిసాన్ మహా సమ్మేళన్ సభలో ఆయన ప్రసంగించారు. "ఆయుధాలు చేతపట్టుకున్న వారితో చర్చలు జరపలేం. ఇది మా ప్రభుత్వ విధానం కాదు. వారు అడవుల్లో 40 వేల మంది ఆదివాసీలను హతమార్చారు. పోలీసులనూ చంపారు. ఇప్పటికైనా మించిపోయింది లేదు.

వివరాలు 2లో..







# జగన్ గారూ... మీ ఏడుపులే మాకు దీవెనలు

- విద్యా వ్యవస్థపై జగన్ విమర్శలకు మంత్రి లోకేశ్ రిప్లయ్
- విద్యా వ్యవస్థను ఐదేళ్లుగా భ్రష్టుపట్టించింది మీరేనని ఆరోపణ
- తాను విద్యావ్యవస్థను చక్కదిద్దానని వెల్లడి
- మీకు కడుపమంట రావడం సహజమేనని సెటైర్

వివరాలు 2లో..



## ఉక్రెయిన్పై రష్యా భారీ దాడి..
## ఒక్కరోజే 477 డ్రోన్లు, 60 మిసైళ్లతో రష్యా దాడి



- 249 డ్రోన్లు, మిస్సైళ్ల కూల్చివేత..మరో 226 జామ్
- దీటుగా బదులిస్తామన్న జెలెన్ స్కీ

ఉక్రెయిన్ పై రష్యా అతిపెద్ద దాడికి పాల్పడింది. ఒక్కరోజే 477 డ్రోన్లు, 60 మిసైల్స్ తో ఆరు ప్రాంతాలపై విరుచుకుపడింది. మూడేండ్ల క్రితం మొదలైనప్పటి నుంచీ రష్యా ఇంత భారీ స్థాయిలో ఉక్రెయిన్ పై

వివరాలు 2లో..

## వాళ్లిద్దరికీ తెలియకుండా ఫోన్ ట్యాపింగ్ జరగడం అసాధ్యం



తెలంగాణను కుదిపేస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్న వేళ, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌లకు తెలియకుండా ఫోన్ ట్యాపింగ్ జరగడం అసాధ్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ వ్యవహారంపై స్పందిస్తూ, ఒక మీడియా ఛానల్‌పై బీఆర్ఎస్ శ్రేణులు చేసిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు.వివిధ వర్గాల ఫోన్లను ట్యాప్ చేయడంపై మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "రాజకీయ నేతలే లక్ష్యమైతే, వారి కుటుంబ సభ్యులైన మహిళల ఫోన్లను ఎందుకు ట్యాప్ చేశారు?" అని ఆయన సూటిగా ప్రశ్నించారు. కేవలం రాజకీయ ప్రత్యర్థులే కాకుండా, సినీ తారలు, న్యాయమూర్తులు, మహిళా అధికారుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారని ఆయన ఆరోపించారు. ఈ చర్యల వల్ల ఎంతో మంది కుటుంబాల్లో లేనిపోని చిచ్చు పెట్టారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సినీ ప్రముఖుల

వివరాలు 2లో..

# ఆషామాషీగా తీసుకోవద్దు

- నెలపాటు.. పార్టీ యంత్రాంగమంతా ఇంటింటికీ వెళ్లాలి
- కూటమి ప్రభుత్వ విజయాలను ప్రజలకు చెప్పాలి
- తానా, ఆటా అంటూ విదేశాలకెళ్తే.. ప్రజలు టాటా చెప్పేస్తారు
- ఎమ్మెల్యేలతో ముఖాముఖి ప్రారంభించా.. చెప్పేది వింటా, సూచనలు చేస్తా
- ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ పరిశీలకుల సమావేశంలో తెదేపా అధినేత చంద్రబాబు

వివరాలు 2లో..



నాలుగేళ్లూ ఏమీ పట్టించుకోకుండా.. ఎన్నికల ఏడాదిలోనే ప్రజల దగ్గరకు వెళ్లి ఏదో చేశామని చెబితే నమ్మడానికి వారు సిద్ధంగా లేరు. పార్టీ, ప్రభుత్వం, పరిపాలనా విధానాల్లో లోటుపాట్లు ఉంటే సరిచేసుకుందాం.. అంతిమంగా ప్రజలు మెచ్చాలి. కార్యకర్తలు ఆమోదించాలి.

వివరాలు 2లో..


# రామచందర్‌రావు, ఈటలలో ఒకరికి అవకాశం
## భాజపా అధ్యక్షుడు ఎవరో తేలేది నేడే



భాజపా రాష్ట్ర అధ్యక్ష పదవికి తుది రేసులో ఇద్దరి పేర్లు బలంగా వినిపి స్తున్నాయి. మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌లలో ఒకరికి అవకాశం దక్కే వీలుందని విశ్వసనీయ సమా చారం. కాబోయే నూతన

వివరాలు 2లో..

# 2027లోనే జమిలీ ఎన్నికలు.. వైసీపీ శ్రేణులు సిద్ధం కావాలి



వైసీపీ కీలక నేత పెద్దిరెడ్డి రామ చంద్ర రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. 2027 ఫిబ్రవరిలోనే జిమిలి ఎన్నికలు వస్తాయని.. వైసీపీ శ్రేణులు సిద్ధం కావాలని అన్నారు. ఈ విషయం ఓ కేంద్ర మంత్రి తనతో చెప్పారని అన్నారు పెద్దిరెడ్డి. వచ్చే ఎన్నికల్లో టీడీపీని సింగిల్ డిజిట్ కే పరిమితం చేయాలని వైసీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు పెద్దిరెడ్డి. పెద్దిరెడ్డి

వివరాలు 2లో..

# హైదరాబాద్ ఎల్లారెడ్డిగూడ పార్కులో ఆక్రమణలు తొలగించిన హైడ్రా..
## దశాబ్దాల పోరాటం హైడ్రాతో రోజుల్లో పరిష్కారం

హైదరాబాద్ లో ఆక్రమణలపై ఉక్కు పాదం మోపుతోంది హైడ్రా. ప్రభు త్వ స్థలాలు, చెరువులపై ఆక్రమణలను ఎక్కడికక్కడ కూల్చేస్తూ దూకుడు ప్రదర్శిస్తోంది హైడ్రా. ఈ క్రమంలో ఆదివారం ( జూన్ 29 ) హైదరాబాద్ లోని మధురానగర్ మెట్రో

వివరాలు 2లో..



## పసుపు బోర్డు ఏర్పాటుతో..
# నిజామాబాద్ కు అంతర్జాతీయ గుర్తింపు

- మొదటి పేజీ తరువాయి

ఆయుధాల్ని విడిచి లొంగిపోవాలి. ఏడాదిన్నరలో 2 వేల మందికిపైగా జనజీవన స్రవంతిలో కలిశారు. మావోయిస్టులతో శాంతిచర్చలు జరపాలని కొందరు కాంగ్రెస్ నేతలు అంటున్నారు. మరి మావోయిస్టుల చేతిలో ప్రాణాలొదిలిన ఆదివాసీల కుటుంబాలకు మీరేం సమాధానం చెబుతారు? మావోయిస్టుల కారణంగా నిలిచిపోయిన అభివృద్ధి గురించి ఏం వివరణ ఇస్తారు?

**అవినీతి యథాతథం**

భారాస సర్కారు హయాంలో భారీ అవినీతి జరిగింది. ధరణి పోర్టల్, కాళేశ్వరం ప్రాజెక్టు, సింగరేణి, టీఎస్‌పీఎస్సీ తదితరాల్లో అవినీతి జరిగింది. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఒక్క కేసు కూడా నమోదు చేయలేదు. గతంలో కేసీఆర్‌కు, ఆయన కుటుంబానికి తెలంగాణ ఏటీఎంగా మారింది. ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో దిల్లీకి ఏటీఎంగా తయారైంది. భారాస పోయి కాంగ్రెస్ వచ్చినా అవినీతి మాత్రం పోలేదు. తెలంగాణ యువత, దళితులు, మహిళలు, బడుగు బలహీనవర్గాలవారు డబుల్ ఇంజిన్ సర్కారు రావాలని కోరుకుంటున్నారు. రానున్న కాలంలో తెలంగాణలో భాజపా అధికారంలోకి వస్తుంది. 2024లో మోదీ ఇచ్చిన హామీ మేరకు నిజామాబాద్ గడ్డపై జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు చేశాం. పసుపు ప్యాకేజింగ్, మార్కెటింగ్, ఎగుమతులకు ప్రత్యేక వ్యవస్థలు నెలకొల్పుతాం. నిజామాబాద్‌లో భారత్ ఎక్స్‌పోర్టు, భారత్ ఆర్గానిక్ లిమిటెడ్ శాఖలను ఏర్పాటు చేయనున్నాం. రైతులను అమెరికా, స్విట్జర్లాండ్, యూకే, ఆస్ట్రేలియా తదితర దేశాలకు పంపిస్తాం. వారు పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించడమే మా లక్ష్యం.

పసుపు బోర్డు లోగోను ఆవిష్కరిస్తున్న కేంద్ర హెూంమంత్రి అమిత్ షా. చిత్రంలో సీతక్క, కిషన్‌రెడ్డి, అర్వింద్, తుమ్మల నాగేశ్వరరావు

**మోదీ పాలనలో దేశానికి రక్షణ**

గతంలో కాంగ్రెస్ పాలనలో పాకిస్థాన్ ఉగ్రవాదులు మన దేశంలో దాడులు చేసి పారిపోయేవారు. మోదీ హయాంలో ఆ పరిస్థితి లేదు. ఉరీలో సర్జికల్ స్ట్రైక్స్, పుల్వామాలో ఎయిర్ స్ట్రైక్స్, పహల్గాం ఘటన అనంతరం ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్ ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశాం. భారతీయులను ప్రశాంతంగా ఉండనీయబోమంటున్న పాకిస్థానీయుల ముఖాలు చూస్తే ఎవరికి ప్రశాంతత లేదో అర్థమవుతుంది. ఈ విషయాన్ని గ్రహించని రాహుల్ గాంధీ.. గత పదేళ్లుగా దేశాన్ని రక్షిస్తున్న మోదీని పదే పదే ప్రశ్నలు అడుగుతున్నారు" అని అమిత్‌షా అన్నారు.

**యూరియా కష్టాలను కేంద్రం తీర్చింది: కిషన్‌రెడ్డి**

కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతుల పక్షపాతి అని అన్నారు. గతంలో ఎరువుల కొరతతో రైతులు అల్లాడేవారని, ఈ నేపథ్యంలో యూరియా కష్టాలు తీర్చేందుకు కేంద్రం రూ.3,500 బస్తాను రాయితీపై రూ.260కే అందిస్తోందని తెలిపారు. అయినా, తెలంగాణకు మోదీ ఏం ఇచ్చారని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నిస్తున్నారని, కాంగ్రెస్‌కు సాధ్యం కాని పసుపు బోర్డును నిజామాబాద్ రైతులకు వరంగా మోదీ మంజూరు చేశారని ఆయన చెప్పారు. ఎంపీ ధర్మపురి అర్వింద్ పసుపు అర్వింద్‌గా మారారని చమత్కరించారు. తెలంగాణ ప్రజలు అందరికీ అవకాశం ఇచ్చారని, వచ్చే ఎన్నికల్లో భాజపాకు అవకాశం కల్పించాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కోరారు.

అంతకుముందు అమిత్‌షా నిజామాబాద్ వినాయక్‌నగర్‌లోని జాతీయ పసుపు బోర్డు నూతన కార్యాలయాన్ని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క, ఎంపీ అర్వింద్‌లతో కలిసి ప్రారంభించారు. అనంతరం బస్వా గార్డెన్‌లో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కంఠేశ్వర్ బైపాస్ రోడ్‌లో మాజీ మంత్రి డి.శ్రీనివాస్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో ఎంపీలు ధర్మపురి అర్వింద్, ఈటల రాజేందర్, లక్ష్మణ్, జాతీయ పసుపు బోర్డు ఛైర్మన్ పల్లె గంగారెడ్డి, భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, నిజామాబాద్ అర్బన్, ఆర్మూర్ ఎమ్మెల్యేలు సూర్యనారాయణ, రాకేశ్‌రెడ్డి, ఎమ్మెల్సీలు కొమరయ్య, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జగన్ గారూ... మీ ఏడుపులే
# మాకు దీవెనలు

ఆంధ్రప్రదేశ్‌లో విద్యా వ్యవస్థపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేసిన విమర్శలపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో స్పందించారు. "జగన్ గారూ.. మీ ఏడుపులే మాకు దీవెనలు" అంటూ వ్యంగ్యంగా బదులిచ్చారు. తాము చేపడుతున్న సంస్కరణలు చూసి ఓర్వలేకే జగన్ నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఏపీలో విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది... అందుకు ఏపీఈసెట్ అడ్మిషన్లే నిదర్శనం అని జగన్ చేసిన విమర్శలకు లోకేశ్ కౌంటర్ ఇచ్చారు.

"మీరు ఐదేళ్లు విద్యా వ్యవస్థను అస్తవ్యస్తం చేసి పోయారు. నేను ఏడాదిలోనే అనేక సంస్కరణలు తీసుకొచ్చి ప్రభుత్వ విద్యా వ్యవస్థను గాడిన పెట్టడం చూసి మీకు కడుపుమంట రావడం సహజం. మీ హయాంలో ఎప్పుడు కౌన్సిలింగ్ పెట్టారో కూడా మీకు స్పృహ లేదు. కోవిడ్ తరువాత 2022 సెప్టెంబర్‌లో, 2023 జూలై చివరికి ఈసెట్ కౌన్సిలింగ్ పూర్తి చేసిన మీరు మమ్మల్ని విమర్శించటం మీ అజ్ఞానానికి నిదర్శనం. మేము ప్రభుత్వంలోకి రాగానే ఈసెట్ మొదటి కౌన్సిలింగ్‌ని జూలై మూడో వారం కల్లా పూర్తి చేశాం. ఈ సంవత్సరం కూడా మొదటి కౌన్సిలింగ్‌ని జూలై మూడో వారానికి పూర్తి చేస్తాం" అని లోకేశ్ వివరించారు.

# ఆషామాషీగా తీసుకోవద్దు

- మొదటి పేజీ తరువాయి

ఏ నాయకుడైనా సరే.. ప్రజల్లోకి వెళ్లేందుకు నామోషీ వద్దు. ఎంత తిరిగితే అంత రాణిస్తారు. పనిచేయడం ఒక ఎత్తు.. ప్రజలకు అందుబాటులో ఉండటం మరో ఎత్తు. చేసిన పనులను ప్రజలకు పదేపదే చెప్పాలి. చేయకపోతే ఎందుకు చేయలేకపోయామో వివరించడం మన బాధ్యత.

**చంద్రబాబు**

'సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి. నెల రోజులపాటు ఇంటింటికీ తిరగాలి. ఆషామాషీగా తీసుకోవద్దు.. ఇందులో ఎవరికీ మినహాయింపులు లేవు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజలకు చెప్పాలి. వైకాపా కుట్ర రాజకీయాలను వారికి వివరించాలి. తానా, ఆటా సమావేశాల పేరుతో విదేశాలకు వెళ్తే.. ఇక్కడి ప్రజలు మీకు టాటా చెప్పేస్తారు. ఎంపీ, ఎమ్మెల్యేల్లో ఎక్కువమంది యువకులే. అర్థం చేసుకునే సమయానికే ఐదేళ్లు అయిపోతే మాజీలుగా మిగిలిపోతారు' అని ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలకు తెదేపా జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్బోధించారు. మంగళగిరిలోని తెదేపా జాతీయ కార్యాలయంలో ఆదివారం మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పరిశీలకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 'ఏడాది పాలనలో నిర్ణయాలు, కార్యక్రమాలు, పథకాలు, పనులు, విజయాలను ప్రజలకు చెప్పేందుకు నెల రోజులపాటు 'సుపరిపాలనలో తొలి అడుగు-ఇంటింటికీ తెదేపా' తలపెట్టాం. దీనిలో భాగంగా ఎన్నికల ముందు ఏ హామీలిచ్చాం, వాటిలో ఏం నెరవేర్చామో వివరించాలి' అని సూచించారు. 'విధ్వంసం నుంచి వికాసం వైపు ప్రయాణం మొదలుపెట్టాం. అన్నీ చేశామని చెప్పడం లేదు. అందుకే సుపరిపాలనలో తొలి అడుగే అంటున్నాం.. ఒక్కో సమస్యనూ పరిష్కరిస్తున్నాం' అని వివరించారు. ఇంకా ఆయన ఏమన్నారంటే...

నా ప్రణాళిక 2029.. సుపరిపాలనలో తొలి అడుగు 4.1 అంటే నాలుగోసారి ముఖ్యమంత్రి, మొదటి సంవత్సరం.. ఇప్పుడు రెండో సంవత్సరం మీటర్ కూడా మొదలైంది. నెల గడుస్తోంది. ఇకనుంచి సంవత్సరం, నెల, తేదీ, గంటలవారీ లెక్కిస్తాను. ఇంటింటికి తెదేపా సందర్భంగా నియోజకవర్గం, వ్యక్తి, రాష్ట్రం కేంద్రంగా.. గ్రాఫ్ పెరుగుతోందా? తగ్గుతోందా అన్న వివరాలు తీసుకుంటాం.

సర్వేల పేరుతో కొందరు గందరగోళం సృష్టిస్తున్నారు. తెదేపా కంటే ఉత్తమంగా సర్వేలు చేయించేవారెవరూ ఉండరు. క్యూఆర్ కోడ్, డిజిటల్ పెనట్రేషన్ సహా అనేక రూపాల్లో సమాచారం సేకరించి డేటా ఎనలిటిక్స్ జోడించి పరిశీలిస్తున్నాం.. క్షేత్రస్థాయిలో ఎవరేమనుకుంటున్నారో రియల్‌టైమ్‌లో తీసుకుంటున్నాం. వాటిని ఎమ్మెల్యేలకు ఇస్తాం.

ఎంపీలు, ఎమ్మెల్యేలు తమను తాము నిరూపించుకుంటూ పనిచేయాలి. కార్యకర్తల్లో ఉత్తేజం తేవాలి. అదే సమయంలో ప్రజలకు అందుబాటులో ఉండాలి. రెండూ సమతూకం చేసుకోవాలి.

ఎమ్మెల్యేలతో ముఖాముఖి మాట్లాడుతున్నా. ఇప్పటికే నలుగురిని పిలిపించి మాట్లాడాను. అవసరమైతే రోజూ గంట కేటాయిస్తా. రోజూ నలుగురితో మాట్లాడతా. చెప్పేది వింటా.. సూచనలు చేస్తా. మారితే మంచిది. లేదంటే ఏం చేయాలో అదే చేస్తాం. ఎవరి విషయంలో మొహమాటం లేదు. కార్యకర్తలు తప్పు చేసినా పక్కన పెడతాం.

వారసులమంటూ పనిచేయకపోతే.. నమస్కారం పెట్టడమే మార్గం: ఎర్రన్నాయుడు పార్టీకి అంకితభావంతో పనిచేశారు. ఆయన కుమారుడు రామ్మోహన్‌నాయుడు ఇప్పుడు కేంద్రంలో మంత్రిగా ఉన్నారు. లోక్‌సభ మాజీ స్పీకర్ బాలయోగి.. ఆయన కుమారుడు హరీశ్ ఇప్పుడు ఎంపీ. పార్టీకి నమ్మకంగా ఉంటూ, ప్రజాసేవకు అంకితమై పనిచేసేవారి కుటుంబాలను గుర్తుంచుకుని ప్రాధాన్యమిస్తాం. వారసులమంటూ పనిచేయకుండా కూర్చుంటామంటే.. నమస్కారం పెట్టడం తప్ప మరో మార్గం లేదు.

ఆర్థిక ఉగ్రవాదులు రాజకీయాల్లోకి వచ్చారు. క్రిమినల్స్ కూడా రాజకీయ ముసుగులో తిరుగుతున్నారు. రాష్ట్రంలో జరిగే రాజకీయాలను ప్రజలకు వివరించాలి. కారు చక్రాల కింద మనిషి పడితే.. ఎంత అత్యవసర ప్రయాణమైనా మానుకుని వారిని ఆసుపత్రికి పంపిస్తాం. అది సామాజిక బాధ్యత. జగన్ మాత్రం తన కారు కింద ఒకరు పడితే.. తీసి పక్కన పడేసి పోయారు. ఆధారాలు బయటపడినా.. పత్రిక, టీవీని అడ్డంపెట్టుకుని ఎదురుదాడి చేస్తున్నారు. గతంలో కోడికత్తి, గులకరాయి అంటూ జగన్ డ్రామాలాడారు. ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నా.. తన ఇంటిదగ్గర గడ్డి కాలిందని, భద్రత లేదంటున్నారు. సీసీ కెమెరా ఫుటేజ్ అడిగినా ఇవ్వడం లేదు.

**డబ్బుతోనే గెలవడం అపోహే!**

డబ్బుతోనే గెలవడం అనేది నిజం కాదు. అలాగైతే 2024 ఎన్నికల్లో కూటమి అధికారంలోకి వచ్చేది కాదు. వైకాపా పెద్దమొత్తంలో ఖర్చుచేసింది. అయినా 11 సీట్లే వచ్చాయి. అంటే డబ్బు పనిచేయదని తేలిపోయింది. కానీ ఎన్నికలొచ్చేసరికి అంతా ఆదుర్దాపడిపోతాం. ఈ విషయంలో ప్రజల్లో చైతన్యం తేవాలి.

**ఆ పత్రిక, టీవీ ప్రజల్లో గందరగోళం సృష్టిస్తాయి**

జగన్ తప్ప ఏ రాజకీయ పార్టీ పత్రిక, టీవీ పెట్టుకోలేదు. దేశ రాజకీయాల్లో ఇది కొత్త పోకడ.. ఆ పత్రిక, టీవీ వారిని కాపాడగలిగితే గతేడాది ఎన్నికల్లో 11 సీట్లు వచ్చేవి కావు. కానీ ప్రజలను గందరగోళంలోకి నెట్టడానికి అవి పనికొస్తాయి. ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలి. సామాజిక మాధ్యమాల ద్వారా కూడా వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు.

అప్పుడు తప్పుడు విధానంలో అప్పులు.. ఇప్పుడేమో అడ్డంకులు: వైకాపా నేతలు 2019 సంవత్సరానికి ముందు అమరావతిపై విషప్రచారం చేశారు. అప్పులు ఇవ్వవద్దని అంతర్జాతీయ సంస్థలకు లేఖలు రాశారు. వాళ్లు అధికారంలోకి వచ్చాక 25 ఏళ్ల మద్యం ఆదాయాన్ని తాకట్టు పెట్టి తప్పుడు విధానంలో రూ.25వేల కోట్లు తెచ్చారు. తహసీల్దారు కార్యాలయాలు, ఆసుపత్రులు తాకట్టు పెట్టారు. ఇప్పుడు మైనింగ్‌పై వచ్చే ఆదాయం చూపి ప్రభుత్వం అప్పు తెచ్చే ప్రయత్నం చేస్తుంటే.. రాజ్యాంగ ఉల్లంఘన జరుగుతోందంటూ అందరికీ లేఖలు రాశారు. ఒకవైపు అప్పులు ఇవ్వొద్దని అడ్డుపడుతూ.. మరోవైపు పథకాలు అమలు చేయట్లేదని నీచరాజకీయాలు చేస్తున్నారు. కులం, మతం పేరుతో రెచ్చగొడుతున్నారు. పాస్టర్ ఒకరు మద్యం తాగుతూ వచ్చి ప్రమాదంలో చనిపోతే అతన్ని ప్రభుత్వం, పోలీసులు చంపేశారని ఆరోపిస్తున్నారు. సాక్ష్యాలు అడిగినా ఇవ్వకుండా నీతిమాలిన రాజకీయాలు చేస్తున్నారు. అలాంటి వారి రాజకీయ ముసుగు తీసి చట్టం ముందు నిలబెడతాం.

## వాళ్లిద్దరికీ తెలియకుండా ఫోన్
# ట్యాపింగ్ జరగడం అసాధ్యం

- మొదటి పేజీ తరువాయి

వ్యక్తిగత సంభాషణలను దొంగచాటుగా వినాల్సిన అవసరం ఏమొచ్చిందని నిలదీశారు. ఏదైనా విషయంపై అభ్యంతరాలు ఉంటే, ప్రజాస్వామ్యంలో చట్టపరంగా పోరాడాలని, అంతేగానీ మీడియా సంస్థలపై భౌతిక దాడులకు పాల్పడటం సరికాదని మహేశ్ కుమార్ గౌడ్ హితవు పలికారు. బీఆర్ఎస్

నాయకత్వం ఇటువంటి దాడులను ప్రోత్సహించవద్దని, చట్టపరమైన మార్గాలను అనుసరించాలని సూచించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిజానిజాలు విచారణలో తేలతాయని, బాధ్యులెవరైనా చట్టం ముందు నిలబడాల్సిందేనని ఆయన అన్నారు.

## హైదరాబాద్ ఎల్లారెడ్డిగూడ పార్కులో
# ఆక్రమణలు తొలగించిన హైడ్రా..

- మొదటి పేజీ తరువాయి

స్టేషన్ సమీపంలోని ఎల్లారెడ్డిగూడ పార్కులో ఆక్రమణలను తొలగించింది హైడ్రా. ఆక్రమణలు తొలగించి 1533 గజాల విస్తీర్ణంలో పార్కును అందుబాటులోకి తెచ్చింది హైడ్రా. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. స్థానిక సాయి సారథి నగర్ లేఔట్ లో 1961 నుంచి ఆక్రమణలు ఉన్నాయని.. సాయి సారథీనగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు

## ఉక్రెయిన్పై రష్యా భారీ దాడి..
# ఒక్కరోజే 477 డ్రోన్లు, 60 మిసైళ్లతో రష్యా దాడి

- మొదటి పేజీ తరువాయి

దాడి చేయడం ఇదే మొదటిసారి. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకూ రష్యా డ్రోన్లు, బాలిస్టిక్, క్రూయిజ్ మిసైల్స్, గ్లైడ్ బాంబులతో దాడులకు పాల్పడగా, తాము దీటుగా తిప్పికొట్టామని ఉక్రెయిన్ ప్రెసిడెంట్ జెలెన్ స్కీ వెల్లడించారు. ఉక్రెయిన్?లోని ఆరు ప్రాంతాలపైకి రష్యా ప్రయోగించిన వాటిలో 249 రష్యన్ ఇరానియన్ షహెద్ డ్రోన్లు, మిసైళ్లను తమ బలగాలు కూల్చివేశాయని, మరో 226 వెపన్స్ ను ఎలక్ట్రానిక్ విధానంలో జామ్ చేశామన్నారు. రష్యా డ్రోన్లను తమ ఎయిర్ ఫోర్స్ జెట్ విమానాలు కూల్చివేశాయని, ఈ ప్రయత్నంలో తాము మూడో ఎఫ్16 ఫైటర్ జెట్?ను కోల్పోయామన్నారు. ఈ ఘటనలో తమ ఫైటర్ పైలట్ వీరోచితంగా పోరాడారని, రష్యా నుంచి వచ్చిన ఏడు ఏరియల్ టార్గెటర్లను ధ్వంసం చేశారన్నారు. చివరి టార్గెట్ ను పేల్చివేసే క్రమంలో ఫైటర్ జెట్ ధ్వంసమైందని, దీంతో జనావాసాలకు దూరంగా జెట్ ను తీసుకెళ్లే ప్రయత్నంలో పైలట్ ఎజెక్ట్ కాకుండా, వీరమరణం పొందాడన్నారు. ఒకవైపు ప్రపంచ దేశాలు శాంతి నెలకొల్పాలని పిలుపునిస్తుంటే రష్యా అధ్యక్షుడు పుతిన్ మాత్రం దాడులు కొనసాగిస్తున్నారని.. తాము కూడా దీటుగా బదులిస్తామన్నారు.

**రష్యాలో 10 ఉక్రెయిన్ డ్రోన్ల కూల్చివేత..**

రష్యా దాడులతో వివిధ ప్రాంతాల్లో ఆరుగురు గాయపడగా, ఇద్దరు మృతి చెందారని అధికారులు తెలిపారు. లవీవ్ రీజియన్?లో మూడు చోట్ల భారీ భవనాలు, ఓ కాలేజీ బిల్డింగ్ ధ్వంసమయ్యాయని తెలిపారు. కాగా, బ్రియాన్స్క్ సిటీపైకి ఉక్రెయిన్ శనివారం రాత్రి ప్రయోగించిన 3 డ్రోన్లను, మరో ప్రాంతంపైకి పంపిన 7 డ్రోన్లను కూల్చేశామని రష్యా రక్షణ శాఖ ఆదివారం ప్రకటించింది. అలాగే ఉక్రెయిన్ లోని డోనెట్స్క్ రీజియన్?లో ఓ గ్రామాన్ని తమ బలగాలు స్వాధీనం చేసుకున్నాయని తెలిపింది.

## రామచందర్‌రావు,
# ఈటలలో ఒకరికి అవకాశం

- మొదటి పేజీ తరువాయి

అధ్యక్షుడికి సోమవారం ఉదయం జాతీయ నాయ కత్వం నుంచి ఫోన్ ద్వారా సమా చారం అందనున్నట్లు తెలిసింది. రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం నియమితులైన ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి, కేంద్ర మంత్రి శోభా కరంద్లాజే ఆదివారం రాత్రి హైదరాబాద్ చేరుకున్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్ సోమవారం ఉదయం రానున్నారు. అధ్యక్ష ఎంపికలో కీలకమైన నామినేషన్ల ఘట్టం సోమవారం జరగనుంది. మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం 4 వరకు భాజపా రాష్ట్ర కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఉంటుంది. నామినేషన్ వేసేది ఒకరేనని తెలిసింది.

**ఎవరి ధీమా వారిదే**

రాష్ట్ర అధ్యక్ష పదవికి మొదటి నుంచి నాలుగైదు పేర్లు వినిపించినా.. ఆదివారం పార్టీ వర్గాల్లో ఇద్దరి పేర్లపై ప్రధానంగా చర్చ జరిగింది. జాతీయ నాయకత్వం కొద్ది రోజుల క్రితమే తెలంగాణలోని ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు, రాష్ట్ర ముఖ్య నేతల అభిప్రాయాలను తీసుకొన్నట్టు తెలిసింది. సంఘ్ నేతలు, పార్టీలో ఆది నుంచి ఉన్న సీనియర్ నేతలు పలువురు రామచందర్‌రావు పేరును ప్రతిపాదించినట్లు సమాచారం. మరోవైపు ఈటల పేరు చాలా కాలంగా పరిశీలనలో ఉంది. బీసీ వర్గానికి అధ్యక్ష పదవిలో పార్టీ ప్రాధాన్యం ఇస్తుందన్న చర్చ నేపథ్యంలో అధిష్ఠానం బాధ్యతలు తనకే అప్పగిస్తుందని ఈటల గట్టి ధీమాతోనే ఉన్నారు. వీరిలో ఎవరి పేరును నాయకత్వం ప్రకటిస్తుందన్నది ఆసక్తికరంగా మారింది. భాజపా రాష్ట్ర అధ్యక్షుడి పేరు ప్రకటించాక పార్టీ శ్రేణులు సంబరాలు ఘనంగా చేయాలని పార్టీ నిర్ణయించింది. ఎన్నిక నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా మన్నెగూడలోని ఒక ఫంక్షన్ హాలులో ఆదివారం రాత్రి పార్టీ శ్రేణులు సన్నాహక సమావేశం నిర్వహించారు. రాష్ట్ర భాజపా ఇంఛార్జ్ అభయ్‌పాటిల్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు జి.మనోహర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. జులై 1న ఎల్బీనగర్‌లోని ఒక ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర అధ్యక్షుడి పేరును పార్టీ అధికారికంగా ప్రకటించనుందని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

## 2027లోనే జమిలీ ఎన్నికలు..
# వైసీపీ శ్రేణులు సిద్ధం కావాలి

- మొదటి పేజీ తరువాయి

వ్యాఖ్యలు ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారాయి. జమిలి ఎన్నికల ప్రస్తావన చాలాకాలం నుంచి ఉన్నప్పటికీ కేంద్రం నుంచి ఎలాంటి క్లారిటీ రాలేదు. ఇప్పుడు పెద్దిరెడ్డి లాంటి సీనియర్ నాయకుడు జమిలి ఎన్నికల ప్రస్తావన తేవడంతో మళ్ళీ చర్చ మొదలైంది.ఆదివారం ( జూన్ 29 ) జరిగిన వైసీపీ జిల్లా స్థాయి సమావేశంలో పాల్గొన్న పెద్దిరెడ్డి ఈమేరకు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబును ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి. నాలుక మందం అంటూ చంద్రబాబు గర్వంగా.. అహంకారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. బాబుకు మోసం చేయడం తప్ప చిత్తశుద్ధి తెలియదని అన్నారు. అక్రమ కేసులు పెట్టి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని మండిపడ్డారు పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి.

ప్రజలకు బాబుపై నమ్మకం పోయిందని.. పార్టీ నేతలు, కార్యకర్తలు చంద్రబాబు చేసిన మోసాలను వివరించాలని అన్నారు. జమిలి ఎన్నికలపై పెద్దిరెడ్డి చేసిన వ్యాఖ్యలు వైసీపీ శ్రేణుల్లోనే కాకుండా ఏపీ పొలిటికల్ సర్కిల్స్ లో కూడా చర్చకు దారి తీశాయి. ఒకవేళ నిజంగానే 2027లో జమిలి ఎన్నికలు వస్తే.. ఏపీ పాలిటిక్స్ లో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయి వేచి చూడాలి.

# చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి



**సీకే న్యూస్ వేములపల్లి జూన్29:** కుటుంబ తగాదాల కారణంగా కోడలు అత్తపై కర్రతో దాలి చేయడంతో గాయాలపాలై చికిత్స పొందుతూ అత్త మృతి చెందిన సంఘటన నల్గొండ జిల్లా వేములపల్లి మండలం సల్కునూరు గ్రామంలో శనివారం చోటు చేసుకుంది.
ఎస్సై డి వెంకటేశ్వర్లు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గుర్రం అంజమ్మ (72)ను ఈనెల 25న పెద్ద కోడలైన పార్వతమ్మతో ఇంటి విషయమై ఘర్షణ జరిగిందన్నారు. ఈ ఘర్షణలో పార్వతమ్మ తన అత్త అంజమ్మతో కర్రతో దాలిడి చేసింది దీంతో అంజమ్మ తలకు తీవ్ర గాలియాలు కావడంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు.
అక్కడ పరీక్షించిన వైద్యులు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం నల్గొండకు తరలించాలని సూచించడంతో కుటుంబ సభ్యులు నల్లగొండలోని ఓ ఆసుపత్రికి తరలించారు.
ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అంజమ్మ శనివారం మృతి చెందిందన్నారు. ఈ మేరకు మృతి రాలి చిన్న కుమార్తె సైదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న వేములపల్లి పోలీసులు మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# జై కేసారం పాల సంఘం చైర్మన్ గా ఢిల్లీ శేఖర్ రెడ్డి వరుసగా మూడవసారి ఏకగ్రీవ ఎన్నిక



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్) జూన్ 29:** చౌటుప్పల్ మండలం జై కేసారం గ్రామంలో ఆదివారం మదర్ డైరీ పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా ఢిల్లీ శేఖర్ రెడ్డి వరుసగా మూడోసారి ఏకగ్రీవంగా నూతన డైరెక్టర్లుగా జోగు లక్ష్మయ్య, కాసోజు రఘుపతి చారి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఢిల్లీ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ పాల సంఘం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు జింద్రు చంద్రారెడ్డి, బొడ్డు జంగారెడ్డి, కోర్పూరి శంకరయ్య, జింద్రు హంసమ్మ,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీలను సందర్శించిన మండల అధ్యక్షులు



**జూన్ 29 ( సీ కే న్యూస్) చేగుంట:** 29/06/25 ఆదివారం నాడు చేగుంట మండలంలోని వివిధ గ్రామాలలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఇబ్రహీంపూర్ పులిమామిడి కిస్టాపూర్ బోనాల కొండాపూర్ కరీంనగర్ రాంపూర్ గొల్లపల్లి మకరాజుపేట పెద్ద శివునూర్ చిన్న శివన్నూర్ ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీలను సందర్శించడం జరిగింది గ్రామాలలో ఉన్న కమిటీ అధ్యక్షులు ఉపాధ్యక్షులను కార్యదర్శులను కలిసి జండా గద్దెలకు స్థలాలు చూపడం గద్దె నిర్మించి ఉన్న వాటిని వైట్ కలర్ వేయాలని జెండా ఆవిష్కరణ సిద్ధం చేసుకోవాలని జూలై ఏడవ తారీఖున ఉదయం 8 గంటలకు ఆల్ పార్టీ నాయకులను పిలిచి వాళ్లకు అభినందనలు తెలియజేసి మీ సహాయ సహకారాల వల్ల ఏబీసీగా వర్గీకరణ అమలైంది ఇక ముందు కూడా మీ సహాయ సహకారాలు కావాలని అభినందనలు తెలియజేసి జెండా ఆవిష్కరణ చేయాలని పిలుపునివ్వడం జరిగింది సామాజిక ఉద్యమ నమస్కారాలతో.మీ కొలుపుల రామస్వామి మాదిగ ఎమ్మార్పీఎస్ చేగుంట మండల అధ్యక్షులు

# జూదం,కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు...

ఏటపాక ఎస్సై అప్పల రాజు.



**సీ కే న్యూస్ ఎటపాక ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 29,** ఎటపాక సరిహద్దు ప్రాంతాల్లో పేకాట కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎటపాక ఎస్సై అప్పల రాజు ఆదివారం పత్రిక ప్రకటన లో తెలిపారు. ఎటపాక సరిహద్దు ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన ,జూదాలు,కోడిపందాలు ఎవరైనా నిర్వహించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# బునాదిగాని కాల్వను యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేసి ఈ ఖరీఫ్ పంటకు సాగునీరు అందించాలి...

- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్ డిమాండ్...




**సికే న్యూ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 29.** బునాదిగాని కాల్వను యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేసి ఈ ఖరీఫ్ పంటకు సాగునీరు అందించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఆదివారం రోజున భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వలిగొండ మండల 14వ మహాసభ నర్సాపురం గ్రామంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్లో ఎలగందుల అంజయ్య అధ్యక్షతన జరిగింది. ముందుగా మహాసభల సందర్భంగా ఏర్పాటు చేసిన సిపిఐ జెండాను సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు ఆవిష్కరించారు. ఈ మహాసభకు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు గీత పనివారాల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ బొమ్మగాని ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పేద ప్రజలకు ఎర్ర జెండానే భరోసా అని, పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా అజేయంగా నిలుస్తుందని, నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. అసమానతలు లేని సమాజ నిర్మాణమే కమ్యూనిస్టుల అంతిమ లక్ష్యమని, అన్యాయం, దోపిడీ, అణచివేతలున్నంతకాలం ఎర్రజెండా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై కమ్యూనిస్టు పార్టీ ప్రజల పక్షాన ఉంటుందని అన్నారు.
సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు మాట్లాడుతూ అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్ లు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, ప్రతి పంచాయతీలో సిపిఐకు ప్రాతినిధ్యం ఉండే విధంగా ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధంగా చేసుకోవాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆయన అన్నారు.

ఈ మహాసభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు యానాల దామోదర్ రెడ్డి బోలగాని సత్యనారాయణ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్, బండి జంగమ్మ, ఎండీ ఇమ్రాన్, సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్క దయాకర్ రెడ్డి, మరుపాక వెంకటేష్, సలిగంజి వీరస్వామి, ఎల్లంకి మహేష్ నాయకులు బాలగోని సత్యనారాయణ, పులిపల్పుల మల్లేశం, సల్వద్రి రవీందర్, బోడిగే సుదర్శన్, అంబటి అంజయ్య, మారోజు నరసింహ చారి, సుద్దాల సాయికుమార్, నార్కెట్పల్లి మచ్చగిరి, కట్ల యాదగిరి, మేడి దేవేందర్, పోశబోయిన బొందయ్య, చేగురి పాపయ్య, సాలిగంజి కృష్ణ కుమార్, బోడ సునీత, రేణుక, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.
ఈ మహాసభ చర్చించి ఈ కింది తీర్మారాలను ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. 1. వలిగొండ మండలంలో ఉన్నటువంటి సాగునీటి కాలువలు, భీమలింగం కాలువలను పూర్తి చేసి రైతులకు సాగనిరు అందించాలి 2. భీమలింగం కాల్వను వెల్వర్తి నుండి 5 మీటర్ల వెడల్పుతో చివరి ఆయకట్టు ఆయన దుపెల్లి ఎల్లమ్మ చెరువు వరకు పొడిగించి పూర్తి చేయాలి 3. వలిగొండ మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి 4. విద్యుత్ ట్రాన్స్ ఫార%శీ% రిపేరు సెంటర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలి , 5. మూసి నది ప్రక్షాళన చేసి వ్యవసాయా రంగానికి స్వచ్ఛమైన నీరు అందించాలి 6. ఉపాధి హామీ కార్మికులకు పెండింగ్లో ఉన్న బాకాయిలను వెంటనే విడుదల చేసి పని దినాలను పెంచాలి 7. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకలకు పెంచాలి.

# విద్య, వైద్యాన్ని ఉచితంగా అందివ్వాలి.



- బి.రాజు టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 29,** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు విద్య, వైద్యాన్ని ఉచితంగా అందించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు బుటారి రాజు డిమాండ్ చేశారు. స్థానిక టీపీటీఎఫ్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు జి.హరిలాల్ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో బుటారి రాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.... ప్రజలు తమ సంపాదనలో సుమారు 70శాతం పైబడి విద్య, వైద్యానికి ఖర్చు చేస్తున్నారని, అందువలన ఆర్థికంగా ఎదగలేక, పేదలు మరింత పేదలుగా మారుతున్నారని, తమ ఆదాయ వనరులను బట్టి ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలను ఎంచుకుంటున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను ప్రభుత్వ అధీనంలో అందరికీ సమానమైన నాణ్యమైన శాస్త్రీయ విద్యను అందించాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు కార్పొరేట్ విద్యా వ్యవస్థలను నియంత్రించకుండా, నిర్మూలించ కుండా విద్యారంగాన్ని బాగు చేస్తామని పాలకులు తెలపడం ప్రజలను వహించడమే అవుతుందని అన్నారు. ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగిందని, అందుకు అనుగుణ్యంగా ఉపాధ్యాయుల నియామకాలు, సౌకర్యాల కల్పన ప్రభుత్వాలు అందించాలని కోరారు. ఈ సంవత్సరం ఫిబ్రవరి 15న నియమింపబడిన డీఎస్సీ 2008 ఉపాధ్యాయుల జీతముల చెల్లింపులపై సంబంధిత అధికారులు శ్రద్ధ పెట్టాలని కోరారు. అధికారంలోకి రావడానికి ప్రస్తుత పాలకులు ఉద్యోగులకు తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా అన్ని పెండింగ్ బిల్లులను, నాలుగు డిఏలను తక్షణం చెల్లించాలని, నూతన వేతన స్కేళ్ళు అమలు చేయాలని, సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలని, నగదు రహిత చికిత్సలు ఉద్యోగులకు అందించాలని, జీవో 317 అమలు వలన నష్టపోయిన ఉద్యోగులకు న్యాయం చేయాలని, విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయించాలని, మూతబడిన 6 వేల పాఠశాలలను తెరిపించాలని, ప్రతి గ్రామానికి ఒక ప్రాథమిక పాఠశాలను నెలకొల్పాలని డిమాండ్ చేశారు. సమ్మె చేసిన సమగ్ర శిక్ష, ఉద్యోగుల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో పనిచేసిన సిఆర్టి ల సమస్యలపై ప్రభుత్వం ఇచ్చిన హామీలను అనుసరించి ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జి.హరిలాల్, రాష్ట్ర మాజీ కార్యదర్శి ఎం.రామాచారి జిల్లా కమిటీ సభ్యులు జె.రాంబాబు, టి.సత్తిబాబు, జి.గంగరాజు లు పాల్గొన్నారు.

# ప్రముఖ పాత్రికేయురాలు స్వేచ్ఛ అకాల మరణం పట్ల ఐ ఎఫ్ టి యు తీవ్ర దిగ్భ్రాంతి.......

మణుగూరు ఏరియా బ్రాంచ్ కమిటీ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 29,** ప్రముఖ పాత్రికేయురాలు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్, ప్రముఖ యాంకర్, తెలంగాణ ఉద్యమ నాయకురాలు కామ్రేడ్ స్వేచ్ఛ మృతి పట్ల ఐ ఎఫ్ టి యు మణుగూరు బ్రాంచ్ కమిటీ తీవ్ర దిగ్భ్రాంతిని ప్రకటించింది ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పి డి ఎస్ యు రాష్ట్ర పూర్వ అధ్యక్షులు కామ్రేడ్ శంకరన్న కుమార్తె స్వేచ్ఛ అకాల మరణం పట్ల ఆయన విచారణ వ్యక్తం చేశారు. స్వేచ్ఛ మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని ప్రకటించడంతోపాటు వారి కుటుంబాని కి ప్రగాఢ సానుభూతిని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు , అంగోత్ మంగీలాల్,నల్ల రమేష్, సాధన పల్లి రవి, నాగార్జున, భద్రం, నరసింహారావు, సంజీవ్, వెంకటేశ్వర్లు,రాపర్తి లక్ష్మి, కోడెం రాధా, కృపారాణి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

# కళాకారులకు చేయూత నివ్వడం సామాజిక బాధ్యత.

రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 29,** కళాకారులను ప్రోత్సహిస్తూ వారికి చేయూతనివ్వడం సామాజిక బాధ్యత అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాకాల పాటి కృష్ణయ్య కళాపీఠం ఆధ్వర్యంలో ఈ నెల 28 నుండి 30వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. స్థానిక కేటీపీఎస్ సీతారామ కళ్యాణ మండపంలో రెండవ రోజు ఆదివారం కార్యక్రమాల్లో కొత్వాల ముఖ్య అతిథిగా పాల్గొని హాజరైన కళాకారులకు ప్రశంసా పత్రాలు, షీల్డ్ లి అందజేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ కళల పట్ల రోజురోజుకు ఆదరణ కరువు అవుతున్న ప్రస్తుత తరుణంలో కళలను ప్రోత్సహించే విధంగా నాటకోత్సవాలు నిర్వహిస్తున్న నిర్వాహకులు అభినందనీయులన్నారు. కళాకారుల సమస్యల పరిష్కారం పట్ల తాను ఎప్పుడు సిద్ధంగా ఉంటానని కొత్వాల అన్నారు.
"కొత్వాల, బి ఆర్ ఎస్ అధ్యక్షులు రాజు గౌడ్ కు సన్మానం" సాంస్కృతిక ఉత్సవాల సందర్భంగా కొత్వాల తో పాటు హాజరైన బి ఆర్ ఎస్ పాల్వంచ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్ లను నిర్వాహకులు శాలువా షీల్డ్ లతో సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సంగీతం, జానపద, శాస్త్రీయ ప్రదర్శన కోలాటాలు, అందరినీ ఆకట్టుకున్నాయి.
ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పాకాల పాటి రోశయ్య చౌదరి, వై వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటాచారి, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, దండోరా శ్రీను, ఎల్లా గౌడ్, డిష్ నాగేశ్వరరావు, జొన్నాడ కృష్ణ, మస్నా శ్రీనివాస్, షేక్ బాషా, బాలస్వామి, మోహన్ కృష్ణ, సత్య శ్రీ, పిట్టల కృష్ణ, షేక్ ఖాసిం, హరినాథ్, ధర్మరాజుల శంకర్రావు, జొన్నాడ వీరాచారి, గడ్డం సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజ్గిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి**



**సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లోని మల్కాజ్గిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మైనంపల్లి హనుమంత్ రావు గారి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి గారు జిల్లా కి నియమించబడ్డ అబ్జర్వర్లు బడంగ్పేట్ మాజీ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి గారు టీపీసీసీ జనరల్ సెక్రెటరీ దుర్గం భాస్కర్ గారు హాజరయ్యారు కార్యక్రమంలో నియోజకవర్గం లోని ఏ బ్లాక్ బి బ్లాక్ డివిజన్ అధ్యక్షుల ఎంపికలో భాగంగా వారి యొక్క ప్రొఫార్మా బయోడేటాను పరిశీలనకు తీసుకోవడం జరిగింది కార్యక్రమంలో మల్కాజ్గిరి నియోజకవర్గం లోని ఏ బ్లాక్ బి బ్లాక్ డివిజన్ అధ్యక్షులు మాజీ అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు కార్పొరేటర్లు మహిళా విభాగం అధ్యక్షురాలు అనుబంధ సంస్థ అధ్యక్షులు యువజన విభాగం అధ్యక్షులు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# కమ్యూనిజానికి అంతం లేదు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / ఇల్లందు ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 29, ఇల్లందు పట్టణ కేంద్రం లో 24 వ వార్డు కమ్యూనిటీ హాల్ నందు కామ్రేడ్ ఏపూరి బ్రహ్మం మీటింగ్ హాల్ నందు ఏర్పాటుచేసిన సిపిఐ పట్టణ 18వ మహాసభ లో ముఖ్య అతిథిగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా గారులి పాల్గొని మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం ఆనాటి నుండి నేటి వరకు ఎన్నో వీరోచిత పోరాటాలు చేసిన కమ్యూనిస్టు పార్టీకి కమ్యూనిజానికి అంతం లేదని, బూర్జువ పార్టీల తో విసుకు చెందిన ప్రజలు నేడు కమ్యూనిస్టు పార్టీలవైపు వేల మంది తరలి వస్తున్నారని వారికి నాయకత్వం వహించి సరైన మార్గంలో మనం నడిపిస్తే కమ్యూనిస్టు పార్టీని మరింత బలోపేతం చేసుకునే అవకాశం ఉందని, సమాజంలో ప్రజల వైపు నిలబడి ప్రశ్నించే నాయకులను తయారు చేసుకోవాల్సిన బాధ్యత మన మీద ఉందని రాబోయే ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ క్యాడర్ను ముందుగానే సిద్ధం చేసుకుని ఎన్నికల సంగ్రామంలో ప్రజల వంతు నిలబడి మాట్లాడేందుకు మన నాయకుల్ని మనం గెలిపించుకోవాలని, ఈ ఇల్లందు ప్రాంతంలో క్రియాశీలక రాజకీయాల వైపు అడుగులు వేయాలని ప్రజా సమస్యలే ఎజెండాగా మార్చుకొని నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ, విద్యార్థి, యువజన నాయకత్వాలను పెంచుకోవాలని, వందేళ్ళ సుదీర్ఘ చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ మళ్లీ పూర్వ వైభవం పోసుకొని రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న వందేళ్ళ వేడుకల్లో భాగంగా ఈ ప్రాంతం లో కూడా ఓ మంచి కార్యక్రమాన్ని రూపొందించుకోవాలని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు మిరియాల రంగయ్య, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే సారయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, ఇల్లందు పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య, మండల కార్యదర్శి ఉడుత ఐలయ్య, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ సెక్రటరీ నజీర్ అహ్మద్, అసిస్టెంట్ సెక్రటరీ దాసరి రాజారాం, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాస శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ రవీందర్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు కమటం చంద్రకళ, హమాలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి సదానందం, సహాయ కార్యదర్శి బొల్లి కొమరయ్య, మహిళా సంఘం పట్టణ కార్యదర్శి కనక తార, ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమ్మగాని హరీష్, శాఖ కార్యదర్శులు, హమాలి సంఘం కార్మికులు,సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కార్మికులు, కాటా వర్కర్, సివిల్ వర్కర్స్,ఆటో వర్కర్స్, మధ్యాహ్నం భోజనం వర్కర్స్, డైలీ వేజ్ అవుట్సోర్సింగ్ వర్కర్స్, విద్యార్థి, యువజన, సంఘం నాయకులు పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా 47 జ్ఞానమల కార్యక్రమం

మహనీయుల విగ్రహాలకు పూలమాలలు



సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక బాలాజీ నగర్ అంబేద్కర్ జగ్జీవన్ రావు మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేస్తూ భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో 47 వ జ్ఞానమాల కార్యక్రమాన్ని కొనసాగించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కారింగుల రాజు, జవహర్ నగర్ మాదిగ సంక్షేమ సమితి అధ్యక్షులు బైరపాక చక్రవర్తి దాసు, బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు, కొమ్ము ఇలా కాంతు, ముఖ్యఅతిథిగా విచ్చేసి అంబేద్కర్ జగ్జీవన్ రావులకు పూలమాలలు వేసి జై భీమ్ అని నినాదాలు చేస్తూ అంబేద్కర్ ఆశయాలు సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి నిర్వాహకులు మహంకాళి భిక్షులు మాట్లాడుతూ భారతదేశంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే అందరికీ రక్షణగా ఉంది భారతదేశంలో బహుజనుల రాత గీత మారిందంటే ఏ గుడి మసీదు చర్చి కాదు, కేవలం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం వల్లనే అందరూ సంతోషంగా వున్నారు, ప్రాథమిక హక్కులను ఆదేశక సూత్రాలను కలిగి ఉన్నారు. తరువాత బహుజన నాయకుడు రషీద్ మాట్లాడుతూ, కరోనా సమయంలో ఏ దేవుడు ఎవరిని ఆదుకోలేదు, గుడిలకు చర్చిలకు మసీదులకు తలుపులు తాళాలు వేశారు, కానీ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే ప్రజలను కాపాడింది అని గుర్తు చేశారు , ఈ కార్యక్రమంలో, విజయ శంకర్, రామారావు, శ్రీరాములు, శ్రీశైలం, సాయన్న, తదితరులు పాల్గొనీ 50వ వారం జరగబోయే రాజ్యాంగం పై అవగాహన సదస్సును విజయవంతం చేయవలసిన బాధ్యత అందరిపై ఉందని గుర్తు చేశారుం

## బునాదిగాని కాల్వను యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేసి ఈ ఖరీఫ్ పంటకు సాగునీరు అందించాలి...



- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్ డిమాండ్...
- పాల్గామ దాడి తరువాత భారతదేశం ఐక్యమత్యం గా ఉన్నదని నిరూపించింది.
- పార్లమెంటులో ప్రతిపక్షం బలంగా ఉండాలి అప్పుడే భారతీయులకు న్యాయం జరిగే అవకాశం ఉంటుంది.

సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 29. బునాదిగాని కాల్వను యుద్ధ ప్రతిపాదికాన పూర్తి చేసి ఈ ఖరీఫ్ పంటకు సాగునీరు అందించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఆదివారం రోజున భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వలిగొండ మండల 14వ మహాసభ నర్సాపురం గ్రామంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్లో ఎలగందుల అంజయ్య అధ్యక్షతన జరిగింది. ముందుగా మహాసభల సందర్భంగా ఏర్పాటు చేసిన సిపిఐ జెండాను సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు ఆవిష్కరించారు. ఈ మహాసభకు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు గీత పనివారాల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ బొమ్మగాని ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పేద ప్రజలకు ఎర్ర జెండానే భరోసా అని, పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా అజేయంగా నిలుస్తుందని, నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. అసమానతలు లేని సమాజ నిర్మాణమే కమ్యూనిస్టుల అంతిమ లక్ష్యమని, అన్యాయం, దోపిడీ, అణచివేతలున్నంతకాలం ఎర్రజెండా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై కమ్యూనిస్టు పార్టీ ప్రజల పక్షాన ఉంటుందని అన్నారు.

సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు మాట్లాడుతూ అరులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్ లు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, ప్రతి పంచాయతీలో సిపిఐకు ప్రాతినిధ్యం ఉండే విధంగా ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధంగా చేసుకోవాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆయన అన్నారు.

ఈ మహాసభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు యానాల దామోదర్ రెడ్డి బోలగాని సత్యనారాయణ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్, బండి జంగమ్మ, ఎండీ ఇమ్రాన్, సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్క దయాకర్ రెడ్డి, మరుపాక వెంకటేష్, సలిగంజి వీరస్వామి, ఎల్లంకి మహేష్ నాయకులు బాలగోని సత్యనారాయణ, పులిపల్పుల మల్లేశం, సల్వద్రి రవీందర్, బోడిగే సుదర్శన్, అంబటి అంజయ్య, మారోజు నరసింహ చారి, సుద్దాల సాయికుమార్, నార్కెట్పల్లి మచ్చగిరి, కట్ల యాదగిరి, మేడి దేవేందర్, పోశబోయిన బొందయ్య, చేగురి పాపయ్య, సాలిగంజి కృష్ణ కుమార్, బోడ సునీత, రేణుక, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఈ మహాసభ చర్చించి ఈ కింది తీర్మాలను ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. 1. వలిగొండ మండలంలో ఉన్నటువంటి సాగునీటి కాలువలు, భీమలింగం కాలువలను పూర్తి చేసి రైతులకు సాగనిరు అందించాలి 2. భీమలింగం కాల్వను వెల్వర్తి నుండి 5 మీటర్ల వెడల్పుతో చివరి ఆయకట్టు ఆయన దుపెల్లి ఎల్లమ్మ చెరువు వరకు పొడిగించి పూర్తి చేయాలి 3. వలిగొండ మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి 4. విద్యుత్ ట్రాన్స్ ఫార%శీ% రిపేరు సెంటర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలి , 5. ముసి నది ప్రక్షాళన చేసి వ్యవసాయా రంగానికి స్వచ్ఛమైన నీరు అందించాలి 6. ఉపాధి హామీ కార్మికులకు పెండింగ్లో ఉన్న బాకాయిలను వెంటనే విడుదల చేసి పని దినాలను పెంచాలి 7. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకలకు పెంచాలి.

## బీసీ నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం.

- జిల్లాలో జరిగిన ఈ సమావేశానికి భద్రాచలం నుండి పలువురు ప్రముఖులు హాజరు.





సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 29, కొత్తగూడెంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా బీసీ ముఖ్య నాయకులతో బీసీ రాజ్యాధికార సమితి రౌండ్ టేబుల్ సమావేశం విజయవంతంగా జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపకులు దాసు సురేష్ తో పాటు రాష్ట్ర ముఖ్య నాయకులు హాజరయ్యారు బీసీ ఐక్యవేదిక భద్రాచలం నుండి బొల్లి శెట్టి రంగారావు, బండారి నాగేశ్వరావు, కోపనాతి శాంతారావు , అనుకోజు నరసింహ చారి , మేకల మల్లు యాదవ్, మల్లాడి చక్రి, పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుక సరఫరా కు పటిష్ట చర్యలు.....

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఏఈ అందించిన లేఖ ప్రకారం తహసిల్దార్ ద్వారా ఇసుక కూపన్ జారీ
- స్వశక్తి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఇసుక రీచ్ ల నిర్వహణ

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూన్ -29:ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా ఉచితంగా ఇసుక సరఫరాకు పటిష్ట చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదివారం ఒక ప్రకటనలో అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సమస్య రాకుండా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు.

బోనకల్ మండలంలోని కలకోట, బ్రాహ్మణ పల్లి, రాయన్న పేట, ముదిగొండ మండలంలో గంధసిరి, గంగాపురం, పెద్ద మండవ, చింతకాని మండలంలో చిన్న మండవ, మధిర మండలంలో కమ్మంపాడు, చిలుకూరు, నక్కల గరుబు, ఎర్రుపాలెం మండలంలో తక్కెల పాడు, ఇంగాలి, చొప్పకట్లపాలెం, తిరుమలాయపాలెం మండలంలో ముజిడు పురం, హైదర్ సాయి పేట, కూసుమంచి మండలంలో జక్కేపల్లి, తల్లాడ మండలంలో గొల్లగూడెం, వైరా మండలంలో ఖానాపురం, వెప్పలమడక వద్ద ఇసుక రీచ్ లను గుర్తించడం జరిగిందని కలెక్టర్ అన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తుందని, ఎటువంటి సీనరేజి చార్జిలు ఉండవని అన్నారు. మండల హౌసింగ్ శాఖ ఏ.ఇ. ఇందిరమ్మ లబ్ధిదారుల వివరాలు, ఇంటి నిర్మాణ స్థలం, అవసరమైన ఇసుక వివరాలతో సంబంధిత తహసిల్దార్ కు నిర్ణీత నమూనాలో ప్రతిపాదనలు అందిస్తారని కలెక్టర్ తెలిపారు.

ఏఇ అందించిన ప్రతిపాదనలు ఆధారంగా తహసిల్దార్ లబ్ధిదారులకు కూపన్ జారీ చేస్తారని, ఆ కూపన్ 3 రోజుల వరకు చెల్లుబాటు అవుతుందని అన్నారు. తహసిల్దార్ జారీ చేసిన కూపన్ ఆధారంగా సంబంధిత పంచాయతీ కార్యదర్శి ట్రాక్టర్ వే బిల్లు జారీ చేస్తారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు జిల్లాలో ఏ ఇసుక రీచ్ నుంచైనా తమకు కేటాయించిన ఇసుక తీసుకుని వెళ్ళవచ్చుని అన్నారు.

ఇసుక రీచ్ లను స్వశక్తి మహిళా సంఘాలు పర్యవేక్షిస్తారని, లబ్ధిదారులు వారికి కేటాయించిన మేర మాత్రమే ఇసుక లోడు తీసుకుని వెళ్లాలని కలెక్టర్ తెలిపారు. ఇసుకను కేవలం మనుషులు మాత్రమే లోడ్ చేయాల్సి ఉంటుందని ఎటువంటి మేషినరీ వాడకం అనుమతి లేదని అన్నారు.

ఎడ్ల బండ్లు లేదా ట్రాక్టర్ల ద్వారా మాత్రమే ఇసుక తరలించాల్సి ఉంటుందని, ఉదయం 6.00 నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు మాత్రమే ఇసుక తరలింపు చేయాలని, రాత్రి వేళలో ఇసుక తరలింపుకు అనుమతి లేదని కలెక్టర్ తెలిపారు. ఇట్టి సదుపాయాన్ని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ, చికిత్స ఉచిత నేత్ర శస్త్ర చికిత్స శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే తెల్లం.






సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 29,భద్రాచలం కునవరం రోడ్ మారుతి నర్సింగ్ కాలేజీ ఆవరణలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్ – వికాసా తరంగణి భద్రాచలం, లైన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం, లైన్స్ క్లబ్ జటాయువు వారి సంయుక్త ఆధ్వర్యంలో ఎన్ ఆర్ ఐ వాసవి అసోసియేషన్ యు ఎస్ ఎ వారి సహకారంతో ఎం ఎన్ జె క్యాన్సర్ హాస్పిటల్, పుష్పగిరి కంటి హాస్పిటల్ వారి బృందంతో ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ, చికిత్స ఉచిత నేత్ర శస్త్ర చికిత్స శిబిరంలో ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు. మాట్లాడుతూ ఉచిత వైద్య పరీక్షలను నియోజకవర్గ ప్రజలందరూ సద్విని యోగం చేసుకోవాలని తెలిపారు. ఉచితంగా వైద్య సేవలు అందించడం కొరకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## మహా న్యూస్ కార్యాలయం పై దాడిని ఖండించిన పలమనేరు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ సోషల్ మీడియా ప్రతినిధులు




పలమనేరు జూన్ 28 సి కె న్యూస్:చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం పలమనేరు: ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ సోషల్ మీడియా సభ్యులు, పట్టణంలోని చెన్నై - బెంగళూరు జాతీయ రహదారి పైన క్లాక్ టవర్ వద్ద ధర్నా నిరసన చేపట్టారు.

హైదరాబాద్ లోని మహా న్యూస్ ఛానల్ కార్యాలయం పై జరిగిన దాడులను తీవ్రంగా ఖండించారు. సభ్య సమాజం తలదించుకునే విధంగా మీడియా స్వేచ్ఛను హరిస్తూ బి.ఆర్.ఎస్ శ్రేణుల వ్యవహార శైలిని దుయ్యబట్టారు దాడికి కారణమైన వ్యక్తులను శిక్షించాలని కోరారు.

ఈ కార్యక్రమం పలమనేరు నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు రమేష్, ప్రింట్ మీడియా అధ్యక్షులు శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది.

టీవీ9 నాగరాజు, టీవీ5 శరత్, 10టీవీ బాబు, సివిఆర్ మోహన్, ఎన్.టీ.వీ భార్గవ్, 1టీవీ మహబూబ్, జీ తెలుగు హేమంత్, స్వతంత్ర టీ.వీ మస్తాన్, ఏ.బీ.ఎన్. పవన్, సుమన్ టీ.వీ గుణ, డి.డి న్యూస్ మస్తాన్, మహా న్యూస్ దేవేంద్ర, మరియు ప్రింట్ మీడియా అధ్యక్షులు శ్యామ్, కార్యదర్శి దిలీప్, సభ్యులు అనిల్, త్యాగరాజులు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ నుంచి ట్రేడ్ లైసెన్స్ గురించి ఎటువంటి ఫోన్ కాల్స్ చేయడం లేదు.....

ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూన్ -29:మున్సిపాలిటీ నుంచి ట్రేడ్ లైసెన్స్ గురించి ఎటువంటి ఫోన్ కాల్స్ చేయడం లేదని, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పేరిట వస్తున్న ఫేక్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఖమ్మం జిల్లాలోని పెద్ద పెద్ద భవనాలు, ఆసుపత్రులు, వాణిజ్య వ్యాపారవేత్తలకు 9346423925 నెంబర్ నుంచి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ చేసినట్లుగా ఫేక్ ఫోన్ కాల్స్ చేసి ట్రేడ్ లైసెన్స్ డబ్బులు వసూలు చేయాలని చూస్తున్నారని, ప్రజలు వ్యాపారులు ఎవరు ఎటువంటి ఫోన్ కాల్స్ ను పట్టించుకోవద్దని, మున్సిపల్ కార్పొరేషన్ నుంచి ఎటువంటి ఫోన్ కాల్స్ ద్వారా బిల్లుల సేకరణ జరగదని అన్నారు.

ఫేక్ కాల్స్ నమ్మి ఎవరు డబ్బులు చెల్లించి మోసపోవద్దని, ఇటువంటి ఫోన్ కాల్స్ పై ఇప్పటికే సైబర్ క్రైమ్ లో ఫిర్యాదు నమోదు చేశామని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమీషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అడిషనల్ కలెక్టర్ గా పదోన్నతి పొందిన తన పీఏస్ చంద్ర మోహన్ కు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి శ్రీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి..



సికె న్యూస్ ప్రతినిధి హైదరాబాద్:స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ నుండి అదనపు కలెక్టర్ గా పదోన్నతి పొందిన తన ప్రైవేట్ సెక్రెటరీ శ్రీ కె.చంద్రమోహన్ కు రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు..
ఆదివారం నాడు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆయన్ను మంత్రి అభినందించారు..
రెవెన్యూ శాఖ లో సుదీర్ఘ కాలంగా పనిచేస్తున్న చంద్రమోహన్ గతంలో కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ గా పనిచేశారు..ప్రస్తుతం ఎగ్జిక్యూటివ్ బ్రాంచి డిప్యూటీ కలెక్టర్ల సంఘం అధ్యక్షుడు గా ఉన్నారు..ఆయనతో పాటు మరో 32 మందికి ఈ పదోన్నతి లభించింది..
ప్రత్యేక చొరవతో కొన్నేళ్లుగా ఉన్న డిమాండ్ ను నెరవేరుస్తూ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల నుండి అడిషనల్ కలెక్టర్లుగా పదోన్నతి కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు...

## ఎస్ ఆర్ అండ్ బి జె ఎన్ ఆర్ కాలేజ్ తెలుగు ప్రొఫెసర్ సీతారాం పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి పువ్వాడ..




సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:తన మిత్రుడు కవి డిగ్రీ కాలేజ్ తెలుగు ప్రొఫెసర్ సీతారామ్ పదవి విరమణ కార్యక్రమానికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హాజరయ్యారు.సీతారాంను సన్మానించి వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తేచేసుకుంటూ వారు ప్రొఫెసర్ గా పనిచేసిన కాలేజ్ మరియు విద్యార్థుల భవిష్యత్ కోసం ఎంతో కష్టపడ్డాడని సీతారాం చేసిన సేవలను కొనియాడారు. నేను మంత్రిగా ఉన్న సమయంలో డిగ్రీ కాలేజ్ న్యాక్ ఏఏంం కేటగిరి కోసం చాలా కష్టపడిన ఘనత తనదే. ప్రతి విద్యార్థి మేలు కోరుతూ మార్గదర్శకుడిగా ఎంతో మందికి ఆదర్శంగా నిలిచాడు. సీతారాం కవిగా ఎన్నో నవళులు రచించి ఎంతోమంది ప్రశంసలు పొందారు.నాకు సీతారాం లాంటి స్నేహితుడు దొరకడం చాలా గర్వంగా ఉంది. సీతారాం రాసిన 'కనుక' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు.

## జుక్కల్ ఎమ్మెల్యే కూతురు గ్రాడ్యుయేషన్ పార్టీకి హాజరైన మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి..

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తో కలిసి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి..





సికె న్యూస్ ప్రతినిధి హైదరాబాద్:జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంత రావు కూతురు జసింత తోట ప్రముఖ లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుండి ఇటీవల గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్నారు..ఆదివారం నాడు బంజారాహిల్స్ లో ఓ హెూటల్ లో ఏర్పాటు చేసిన గ్రాడ్యుయేషన్ పార్టీకి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తో కలిసి రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి హాజరయ్యారు..
ఈ సందర్భంగా గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న తోట జసింత ను డిప్యూటీ సీఎం భట్టి,మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అభినందించారు. మరిన్ని ఉన్నత చదువులతో సమాజంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలని వారు జసింతకు శుభాకాంక్షలు తెలిపి,ఆశీర్వదించారు..

# అమిత్ షా చేతుల మీదుగా పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభం

- హాజరైన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు
- పసుపు రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వానికి పలు సూచనలు చేసిన మంత్రి తుమ్మల
- ఆంధ్రప్రదేశ్ లో కలిసిన భద్రాచలం చుట్టుపక్క వున్న యాటపాక, కన్నాయిగూడం, పిచుకలపాడు మరియు పురుషోత్తపట్నం గ్రామ పంచాయతీలను తిరిగి తెలంగాణలో విలీనం చేయాలని కేంద్రమంత్రిని కోరిన మంత్రి తుమ్మల




సికే న్యూస్ ప్రతినిధి:నిజామాబాద్ లో కేంద్రమంత్రి శ్రీ అమిత్ షా చేతుల మీదుగా పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభమయింది. ఇదివరకే రాష్ట్రంలోని నిజామాబాద్ కి పసుపు బోర్డు కేటాయించిన కేంద్ర ప్రభుత్వం, నేడు దాని ప్రధాన కార్యాలయాన్ని నిజామాబాద్ లో ప్రారంభించింది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం తరపున గౌరవ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుగారు మరియు నిజామాబాద్ ఇంచార్జ్ మంత్రి సీతక్క గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. నిజామాబాద్ కి పసుపు బోర్డు ప్రకటించి, దాని కార్యాలయాన్ని కూడా ప్రారంభించినందుకు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వ తరపున కృతజతలు తెలిపారు. అలాగే పసుపు రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. పసుపు రైతులు తమ పంటను కనీస మద్ధతు ధరకు అమ్ముకునే విధంగా ధరలలో స్థీరికరణ తేవాలన్నారు. అందుకోసం పసుపు పంటకు కనీస మద్ధతు ధర ప్రకటించాలని, ఎమ్ ఏ ఆర్ కె ఎఫ్ ఈ డి , ఎన్ ఏ ఎఫ్ ఈ డి వంటి సంస్థల ద్వారా నేరుగా కొనుగోళ్లను చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పసుపు ప్రధానంగా పండే ప్రాంతాలలో డ్రైయింగ్ ప్లాట్‌ఫార్ములు నిర్మాణానికి కేంద్ర నిధులను కేటాయించాలన్నారు. రైతుల వద్దనే పసుపు పాలిషింగ్, గ్రేడింగ్ యంత్రాలను అందుబాటులోకి తేవడం ద్వారా మార్కెట్ విలువ పెరుగుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు. అధిక కర్క్యూమిన్ శాతం, వ్యాధి నిరోధకత, ఎగుమతులకు అనుకూలత కలిగిన విత్తన రకాలను అభివృద్ధి చేయడంపై దృష్టి సారిస్తూ, ప్రొ. జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రత్యేక పసుపు పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. పసుపు సాగు యాంత్రీకరణ, విలువ ఆధారిత గొలుసు అభివృద్ధిపై ఐ సి ఏ ఆర్ మరియు యూ జి సి మద్దతుతో పరిశోధనలకు తోడ్పాటు కల్పించాలని,
భౌగోళిక సూచిక (జి ఐ) ఆధారంగా తెలంగాణ పసుపును అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రాండ్ చేయడానికి కేంద్ర ప్రభుత్వం సహకారం అందించాలని అన్నారు. పసుపు పంటను ఇతర దేశాలకు ఎగుమతి చేసే విధంగా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడంతో పాటు డాక్యుమెంటేషన్‌ను సరళీకరించడం, అంతర్జాతీయ వాణిజ్య డెలిగేషన్లు, ఎగ్జిబిషన్లలో రైతుల పాల్గొనడాన్ని ప్రోత్సహించాలన్నారు.
పసుపు రైతులకు వారి స్థానిక భాషల్లో సలహాలు అందించే విధంగా మొబైల్ యాప్ లు అభివృద్ధి చేయాలని, విలువ ఆధారిత, సేంద్రీయ సాగు, అంతర్జాతీయ నాణ్యత ప్రమాణాలపై రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, పసుపు సాగులో కార్మిక వ్యయాన్ని తగ్గించేందుకు ఎమ్ జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ పథకంతో సమన్వయం చేయాలన్నారు. పసుపు రంగ అభివృద్ధి కార్యక్రమాల అమలును పర్యవేక్షించేందుకు వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాతీయ పసుపు బోర్డు మరియు ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని,
ప్రస్తుత పసుపు సాగు పరిస్థితులపై బేస్‌లైన్ సర్వేను చేపట్టి, వచ్చే ఐదు సంవత్సరాల కోసం ప్రణాళికను రూపొందించాలని అన్నారు.
ఏపిలోని నాలుగు గ్రామ పంచాయతీలను తెలంగాణలో విలీనం చేయాలి.
ఏపి పునర్విభజన చట్టం 2014 లో భాగంగా ఆంధ్రప్రదేశ్ లో కలిసిన భద్రాచలం చుట్టుపక్క గ్రామాలైన యాటపాక, కన్నాయిగూడం, పిచుకలపాడు మరియు పురుషోత్తపట్నం లను తిరిగి తెలంగాణలో విలీనం చేయాలని కేంద్రమంత్రిని లేఖ ద్వారా కోరారు.
భద్రాచలం పట్టణం తెలంగాణలో కొనసాగుతుండగా, యటపాక, కన్నాయిగూడెం, పిచుకలపాడు, పురుషోత్తపట్నం అనే గ్రామ పంచాయతీలు %ళి%17 రెవెన్యూ గ్రామాలు%రి% విభజనలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో కలిపారని, వీటి వలన అనేక పరిపాలనా, అభివృద్ధి ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా భద్రాచలం పట్టణం మరియు తెలంగాణ ప్రధాన మండలాల మధ్య రవాణా అంతరాయం ఏర్పడుతుందని, భద్రాచలంలోని విద్యాసంస్థల్లో చదివే గిరిజన విద్యార్థులకు రాకపోకల్లో మరియు రెండు రాష్ట్రాల చెక్‌పోస్టుల వల్ల గిరిజనులు, వాణిజ్య వాహనాలకు ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. ఎల్‌డబ్ల్యూఈ ప్రభావిత ప్రాంతం కావడం వల్ల లా అండ్ ఆర్డర్ సమస్యలు కూడా ఏర్పడుతున్నాయని, భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానం నిర్వహణకు కూడా ఇబ్బందులు కలుగుతున్నాయని, ఎందుకంటే దేవస్థానం భూములు ఏపీ పరిధిలో ఉన్నాయని అన్నారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు, ఆ గ్రామ పంచాయతీలను తిరిగి తెలంగాణలో కలపడం అత్యవసరమని మంత్రి లేఖలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 ప్రకారం తగిన చట్టపరమైన, పరిపాలనా చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఎంపీ వద్దిరాజు ఉత్తేజిత ప్రసంగం



సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం:ఐకమత్యమే బలం అని, అవసరమైన ప్రతి సందర్భంలో కూడా మరింత ఐక్యత ప్రదర్శిస్తూ ముందుకు సాగాలని మున్నూరుకాపు ప్రముఖులు పిలుపునిచ్చారు.మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల పదవులకు హైదరాబాద్ జలవిహార్ ప్రాంగణంలో ఆదివారం ఎన్నికలు జరిగాయి.ఎన్నికలు ప్రశాంతంగా ముగిసిన అనంతరం జరిగిన సమావేశంలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,మాజీ మంత్రి జోగు రామన్న, ఎన్నికల ప్రధానాధికారిగా వ్యవహరించిన రిటైర్డ్ ఐపీఎస్ అధికారి జే.డీ.లక్ష్మీనారాయణ, సంఘం అత్యున్నత నిర్ణాయక మండలి అపెక్స్ కౌన్సిల్ సభ్యులు సీ.విఠల్,రౌతు కనకయ్య,మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్,మీసాల చంద్రయ్య, పటేల్ ఎంటర్ ప్రెన్యూర్స్ ప్రముఖులు డాక్టర్ పీఏల్ఎన్ పటేల్ తదితర ప్రముఖులు ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాపులు చూపిన ఐక్యతను, శక్తిని స్ఫూర్తిగా తీసుకుని మున్నూరుకాపులం ముందుకు సాగుదామన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయాంలో మున్నూరుకాపులు బీఆర్ఎస్ నుంచి 10మంది ఎమ్మెల్యేలుగా ఎన్నికయితే, కాంగ్రెస్ నుంచి 2023లో ఒక్కరు మాత్రమే ఎన్నికయ్యారని తెలిపారు.గత 75ఏండ్లలో మున్నూరుకాపు మంత్రి లేని కేబినెట్ ఇదొక్కటేనని ఎంపీ రవిచంద్ర ఆవేదన వ్యక్తంచేశారు.కులగణన సందర్భంగా పాలకులు మున్నూరుకాపు జనాభాను తక్కువ చేసి చూపడం కూడా ఒక కుట్రేనని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.మనమందరం వివిధ సంఘాలుగా కాకుండా అపెక్స్ కౌన్సిల్ పొందుపర్చిన రాజ్యాంగం ప్రకారం"ఒకే కులం-ఒకే సంఘం"నినాదంతో ముందుకు సాగడం ద్వారా మరింత ఐకమత్యాన్ని ప్రదర్శించాల్సిన అవసరం ఉందన్నారు.సంఘం మాజీ అధ్యక్షుడు కొండా దేవయ్య అనవసరమైన వాదనతో రాజ్యాంగానికి విరుద్ధంగా వేరుపడడం విచారకరమని ఎంపీ వద్దిరాజు చెప్పారు.అపెక్స్ కౌన్సిల్ అత్యున్నత నిర్ణాయక మండలి అని,ఇదే సుప్రీం అని,దాని నిర్ణయాలే ఫైనల్ అని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.భవిష్యత్తులో మున్నూరుకాపులంతా ఒకే గొడుగు కిందకు వస్తారన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.మన పిల్లలను బాగా చదువిస్తూ,వ్యాపార రంగంలో అడుగుపెట్టి ఆర్థికంగా బలపడుతూ రాజ్యాధికారం దిశగా అడుగులేద్దామని, ఇందుకు ఐకమత్యంతో ముందుకు సాగుదామని ఎంపీ వద్దిరాజు పిలుపునిచ్చారు.మనం గతంలో అనుకున్న మాదిరిగా హైదరాబాద్ నగరంలో భారీ బహిరంగ జరిపి మున్నూరుకాపుల సంఘటిత శక్తిని లోకానికి చాటి చెబుదామని ఎంపీ వద్దిరాజు చెప్పారు.మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ,మన జనాభాను తక్కువ చేసి చూపించడం రాజకీయంగా అణచివేయాలని కుట్ర పన్నారన్నారు.మంత్రిమండలిలో మున్నూరుకాపు వారికి చోటివ్వకపోవడం బాధాకరమని చెప్పారు.అపెక్స్ కౌన్సిల్ సభ్యులు సీ.విఠల్ మాట్లాడుతూ, సంఘం ఎన్నికలు గొప్పగా, ప్రజాస్వామ్యయుతంగా జరిగాయన్నారు.అపెక్స్ కౌన్సిల్ రూపొందించిన నియమ నిబంధనలు (బై లా) దేశ ప్రజలకు భారత రాజ్యాంగం మాదిరిగా మున్నూరుకాపులకు రాజ్యాంగం వంటిదన్నారు.మన సంఘాన్ని గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నిర్మించుకుంటూ, బలోపేతం చేసుకుంటూ హైదరాబాద్ నగరంలో భారీ బహిరంగ జరుపుకుందామని తెలిపారు.అపెక్స్ కౌన్సిల్ సభ్యులు రౌతు కనకయ్య మాట్లాడుతూ,రాష్ట్రంలో అత్యధిక జనాభా మున్నూరుకాపులదేనని స్పష్టం చేశారు.నిబద్ధతతో పని చేసుకుంటూ ముందుకు సాగితే ఏదైనా సాధించవచ్చని, త్వరలో రాజకీయ తరగతులు కూడా నిర్వహించుకుని రాజ్యాధికారం సాధించుకునే దిశగా వడివడిగా అడుగులేద్దామన్నారు.స్వర్గీయ బొజ్జం నర్సింహులు రాసిన "మున్నూరుకాపు కుల అధ్యయనం 1920-67 పుస్తకాన్ని ఎంపీ రవిచంద్ర, ఐపీఎస్ మాజీ అధికారి జే.డీ.లక్ష్మీనారాయణలకు కనకయ్య బహుకరించారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో మన ఐక్యత,సత్తా చూపించాల్సిన అవసరం ఉందన్నారు.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, రాజ్యాధికారం అందుకునేందుకు మనం మొదట ఆర్థికంగా మరింత బలపడాల్సిన అవసరం ఉందన్నారు.సరైన ప్రణాళిక,కార్యాచరణతో ముందుకు సాగితే విజయమే మనదేనన్నారు.ఈ సందర్భంగా పటేల్స్ ఎంటర్ ప్రెన్యూర్స్ నెట్ వర్క్ ప్రముఖులు డాక్టర్ పీఏల్ఎన్ పటేల్ మాట్లాడుతూ,ఈ ఎన్నికలు చరిత్రలో నిలిచిపోతాయని,33జిల్లాల నుంచి వచ్చిన నాయకులు పాల్గొన్న ఈ ప్రక్రియ కన్నుల పండువగా జరిగిందన్నారు.ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు పటేల్స్ ఎంటర్ ప్రెన్యూర్స్ నెట్ వర్క్ ప్రముఖులు అందించిన చేయూతను ఎంపీ రవిచంద్ర, అపెక్స్ కౌన్సిల్ సభ్యులు విఠల్, కనకయ్య,మీసాల చంద్రయ్య,ఎన్నికల ప్రధానాధికారి జే.డీ.లక్ష్మీనారాయణ,అధికారులు మంగపతి బాబు,ఎర్రా నాగేంద్రబాబు, ఊసా రఘు, లవంగాల అనిల్ తదితర ప్రముఖులు కొనియాడారు.

# వెంకయ్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

సికే న్యూస్ ప్రతినిధి:నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం గ్రామానికి చెందిన స్వర్గీయ బండారు వెంకయ్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం జరిగింది.ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం లో అసంఘటిత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీనివాసరావు, టీయూ డబ్ల్యూయుజె(టీజేఎఫ్) యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రారవి,జట్టంగి వెంకన్న,నూకమళ్ల వీరస్వామి, ఆర్ఐ రవి,పమ్మి రవి,సాంస్కృతిక సారథి విజయ్,బద్రి, కళాకారులు కరాటే వేణు,జమ్మి వీరబాబు, తల్లడ శ్రీను,గండమాల అంజిబాబు పాల్గొని వెంకయ్యకు నివాళులర్పించారు.ఈసంద వారు మాట్లాడుతూ వెంకయ్య సేవలు మరువలేనివి అన్నారు.



# హిమాచల్ ప్రదేశ్ లో 'పుష్ప' సీన్... నెట్టింట కామెంట్స్ వైరల్!



హిమాచల్ ప్రదేశ్ లో ఈ సంవత్సరం ముందస్తు, తీవ్రమైన రుతుపవనాలు సంభవించాయని.. దీని వలన ఆకస్మిక వరదలు, విస్తృతమైన మౌలిక సదుపాయాల నష్టం, అనేక జిల్లాల్లో విషాదకరమైన ప్రాణనష్టం సంభవించిందని రెవెన్యూ, ఉద్యానవన, గిరిజన అభివృద్ధి మంత్రి జగత్ సింగ్ నేగి తాజాగా తెలిపారు. ఈ క్రమంలో ఇప్పటివరకూ 17 మంది మృతి చెందినట్లు వెల్లడించారు.ఇదే సమయంలో... ముఖ్యంగా కులు, ధర్మశాలలోని కొన్ని ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు సంభవించాయని వెల్లడించారు. అదేవిధంగా... భారీ వర్షాల కారణంగా రోడ్డు కనెక్టివిటీ, విద్యుత్ లైన్లకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని నేగి అన్నారు. ఇందులో భాగంగా.. సుమారు 37 రోడ్లు మూసుకుపోయాయని, దాదాపు 47 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్లు దెబ్బతిన్నాయని తెలిపారు.అదేవిధంగా... కొన్ని ప్రాంతాలలో చిన్న వంతెనలు కొట్టుకుపోయాయని, దీనివల్ల లోకల్ కనెక్టివిటీ మరింత దెబ్బతింటుందని ఆయన అన్నారు. ఒక వారంలోనే భారీ వర్షాల వల్ల జరిగిన నష్టం రూ.300 కోట్లు దాటిందని మంత్రి జగత్ సింగ్ నేగి వెల్లడించారు. మరోవైపు.. ఈ వరదల కారణంగా 'పుష్ప' సినిమాలో సీన్ రిపీటయ్యిందంటూ నెట్టింట ఓ విషయం వైరల్ గా మారింది. అవును... హిమాచల్ ప్రదేశ్ లోని కులు జిల్లాలో కురుస్తున్న భారీవర్షాలకు డ్యామ్ లలోకి నీరు భారీగా వచ్చి చేరుతోంది. ఈ సమయంలో బీబీఎంబీ పండోహ్ డ్యామ్ లోకి వరదనీటితో పాటు టన్నులకొద్దీ కలప కొట్టుకు వచ్చింది. అధికారులు డ్యామ్ గేట్లు అయిదింటిని ఎత్తడంతో పెద్ద ఎత్తున కలప నదిపై తేలుతూకనిపిస్తోంది.దీనికి సంబంధించిన ఫోటోలు నెట్టింట వైరల్ గా మారాయి. ఈ ఫోటోలు వైరల్ కాడంతో నెటిజన్లు 'హిమాచల్ పుష్పరాజ్ ఎక్కడా?'.. 'హిమాచల్ ప్రదేశ్ లో పుష్పరాజ్ లు ఎక్కువే!' అంటూ సరదాగా వ్యాఖ్యానిస్తూ, ఆ సినిమాలోని ఫోటోలు పోస్ట్ చేస్తున్నారు. మరోవైపు.. దీంతో రాష్ట్రంలో చెట్లను అక్రమంగా నరకడం స్పష్టంగా కనిపిస్తోందని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి.


# భయపెడుతోన్న రైళ్లో కొత్త దొంగతనాలు... ఎలా చేస్తున్నారంటే..?



రైళ్లో ప్రయాణిస్తున్నప్పుడు కిటికీల పక్కన కూర్చున్న వారు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తుంటారు. ట్రైన్ కదలడం మొదలవ్వగానే.. మెడలోని చైన్స్ కిటికీలోంచి లాక్కుని, చేతిలోని సెల్ ఫోన్స్ తీసుకుని పారిపోతుంటారు. ఇలా రకరకాల టెన్షన్స్ రైళ్లో ప్రయాణించే సమయంలో ఉంటాయని చెబుతారు! ఈ సమయంలో తాజాగా కొత్తరకం దొంగతనం అధికారులను టెన్షన్ పెడుతోంది.అవును... కిటికీ దగ్గర కూర్చుని అప్రమత్తంగా లేనివారి మెడలోని గొలుసులు లాక్కుని పోవడం, సెల్ ఫోన్లు ఎత్తుకుపోవడం వంటి దొంగతనాలతో పాటు తాజాగా రైలు ప్రయాణికులను దోచుకోవడానికి కొందరు దొంగలు ఏకంగా రైల్వే సిగ్నళ్లను ట్యాంపరింగ్ చేస్తున్నారనే విషయం తాజాగా తెరపైకి వచ్చింది. దీంతో.. రైల్వే ఉన్నతాధికారుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు! ఆంధ్రప్రదేశ్ లో ఇప్పటి వరకు ఒంగోలు, రేణిగుంట సమీపంలోని ముంగిలిపట్టు.. తెలంగాణలోని అలంపూర్, మానవపాడు, ఇటిక్యాల రైల్వేస్టేషన్ల పరిధిలో ఇలా... రైళ్లను సిగ్నళ్లు ఉన్నచోట ఆపేలా చేసి మరీ దొంగతనం చేసిన ఘటనలు జరిగినట్లు రైల్వే పోలీసుల రికార్డుల్లో నమోదైందని తెలుస్తోంది. తాజాగా అనంతపురం జిల్లా తాడిపత్రిలోనూ ఇలాంటి ఘటన చోటు చేసుకుంది.ఇందులో భాగంగా.. తాడిపత్రి మండలంలోని కోమలి అనే ప్రాంతంలో సిగ్నల్ ట్యాంపరింగ్ చేసిన దుండగులు.. చెంగల్పట్టు ఎక్స్ ప్రెస్ రైలు ఆగేలా చేశారు. ఈ సమయంలో.. ఓ మహిళ మెడలోని 2.7 తులాల బంగారు ఆభరణాలను అపహరించి పారిపోయారు. దీంతో... ఈ తరహా కొత్త రకం దొంగతనాలు ఆందోళన కలిగిస్తున్నాయని అంటున్నారు.ఈ సందర్భంగా... మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు చెందినవారు ఈ తరహా దొంగతనాలకు పాల్పడుతున్నట్లు రైల్వే పోలీసులు భావిస్తున్నారని తెలుస్తోంది. పార్థీ గ్యాంగ్, శోలాపూర్ గ్యాంగ్, మీర్జాపూర్ గ్యాంగ్ లతోపాటు జామ్ కేడ్, బీడ్ తదితర ప్రాంతాలకు చెందిన నేరస్థులు సిగ్నల్ ట్యాంపరింగ్ చేసి దొంగతనాలు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు గుర్తించారని అంటున్నారు.ఇదే సమయంలో... శనివారం తెల్లవారుజామున న్యూ పిడుగురాళ్ల రైల్వేస్టేషన్ సమీపంలోనూ ఇలాంటి ఘటనే చోటు చేసుకుంది. ఇందులో భాగంగా.. ఆ ప్రాంతంలో సిగ్నల్ వ్యవస్థను దుండగులు ట్యాంపరింగ్ చేయడంతో సిగ్నల్ నిలిచిపోయింది. దీంతో ఆ సమయంలో విశాఖనుంచి చర్లపల్లి వెళుతున్న స్పెషల్ ఎక్స్ ప్రెస్ రైలు లోకోపైలట్ రైలును ఆపేశారు.వెంటనే దుండగులు రెండు బోగీల్లోకి వెళ్లి ఇద్దరు మహిళల మెడల్లోని బంగారం గొలుసులు లాక్కొని పరారయ్యారు. ఈ ఘటనతో తెల్లవారుజామున 4:12 నుంచి 5:30 గంటల వరకు రైలు నిలిచిపోయిన పరిస్థితి. ఈ ఘటనలో ఒక మహిళ మెడలో 20 గ్రాముల గొలుసు, మరో మహిళకు చెందిన 30 గ్రాముల గొలుసు చోరీ అయినట్లు చెబుతున్నారు.

ఈ సమయంలో... రైల్వే సిగ్నళ్లను ట్యాంపరింగ్ చేయడానికి దొంగలు రకరకాల పద్దతులను ఉపయోగిస్తున్నారని అంటున్నారు. ఇందులో ప్రధానంగా.. స్టేషన్లకు సమీపంలోని సిగ్నళ్లను ట్యాంపర్ చేయడానికి వీలుగా జంక్షన్ బాక్స్ లో షార్ట్ సర్క్యూట్ అయ్యేలా చేస్తున్నారు. మరికొంతమంది... రైల్వే సిగ్నలింగ్ వ్యవస్థ సర్క్యూట్ బోర్డును పగలగొట్టి సిగ్నళ్లు పడకుండా చేస్తున్నారు.మరికొంతమంది సిగ్నల్ వ్యవస్థ వైర్లను కత్తిరించి సిగ్నల్ పడకుండా చేసి రైలును ఆపే పరిస్థితులు సృష్టిస్తుండగా... సిగ్నల్స్ కనపడకుండా ఉండేలా లైటు ఉండే భాగానికి ఒక వస్త్రాన్ని చుట్టేస్తున్నవారు మరికొంతమంది అని చెబుతున్నారు. ఇందులో ఏది చేసినా.. ట్రైన్ ఆపడమే వారికి ముఖ్యం!!

# యుఎస్ వీసా స్లాట్లలో గందరగోళం: లండన్‌లో బుకింగ్, ఆఫ్రికాలో ఇంటర్వ్యూలు?




యునైటెడ్ కింగ్‌డమ్‌లో యుఎస్ వీసా అపాయింట్‌మెంట్‌లు బుక్ చేసుకున్నవారికి ఊహించని షాక్ తగిలింది. ధృవీకరించబడిన ఇంటర్వ్యూలు రద్దవడమే కాకుండా కొన్ని సందర్భాల్లో ఆఫ్రికాలోని జింబాబ్వే దేశ రాజధాని హరారేకి మారడం కలకలం రేపుతోంది. ఈ పరిణామంపై వీసా అభ్యర్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఈ ఘటనపై సామాజిక మాధ్యమాల్లో వీసా అభ్యర్థులు తమ అసహనాన్ని వెళ్లగక్కుతున్నారు. కొందరు తమ ఆగస్టు 28వ తేదీన షెడ్యూల్ చేయబడిన ఇంటర్వ్యూలు అకస్మాత్తుగా సెప్టెంబర్ 2వ తేదీకి మారినట్టు మెయిల్ వచ్చిందని పంచుకుంటే, మరికొందరు తమ అకౌంట్లలో ఇంటర్వ్యూ వేదిక హఠాత్తుగా హరారేగా మారిపోయిందని వెల్లడించారు.

ఇంకా విచిత్రం ఏమిటంటే ఈ ఇమెయిల్స్‌లో "%ణముతీ ఎఱయి ఖజూశ్రీఱమ్ఘుత్%" అనే తప్పుడు స్పెల్లింగ్‌తో సందేశాలు పంపించడం దరఖాస్తుదారులను షాక్ కు గురిచేసింది. మొదట వీటిని ఫిషింగ్ మోసాలుగా భావించినప్పటికీ ఇవి నిజమైన రీషెడ్యూలింగ్‌లే అని తరువాత అర్థమైంది. నెలల తేదీలు మారడం సర్వసాధారణంగా మారింది. ఆగస్టు నుంచి అక్టోబర్‌కు, సెప్టెంబరు నుంచి ఏకంగా జనవరి 2026కు మారినట్లు బాధితులు వాపోతున్నారు.


**సహనం కోల్పోతున్న అభ్యర్థులు**

ఈ మార్పులకు ఎటువంటి కారణమూ చెప్పకుండా వేరే ఎంపికలు లేవని, డబ్బు తిరిగి ఇవ్వడం లేదని, కస్టమర్ కేర్ నుండి ఎటువంటి సమాధానం రావడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వీసా అభ్యర్థుల్లో కొంతమంది దీనిని సాంకేతిక లోపంగా భావిస్తుండగా, మరికొంతమంది దౌత్య కార్యాలయంపై పడుతున్న భారం వల్ల ఇలాంటి మార్పులు జరుగుతున్నాయని అభిప్రాయపడుతున్నారు. సోషల్ మీడియాలో కొన్ని కామెంట్లు దీనిని ఉద్దేశపూర్వకంగా వీసా ప్రక్రియను ఆలస్యం చేసి, ప్రజలను మళ్లీ దరఖాస్తు చేయించుకోవడానికి చేసే "డబ్బు వృథా" చేసే వ్యూహంగా ఎద్దేవా చేస్తున్నాయి.

**భవిష్యత్తుపై ప్రభావం**

విదేశీ విద్య, ఉద్యోగావకాశాలు కోరుకుంటున్నవారికి వీసా అపాయింట్‌మెంట్‌లు వారి జీవితాలను ప్రభావితం చేసే అంశాలు. ఇటువంటి గందరగోళపు మార్పులు అభ్యర్థుల భవిష్యత్తును తీవ్రంగా ప్రభావితం చేసే అవకాశం ఉంది. ఈ పరిస్థితిపై యుఎస్ అధికారులు స్పష్టత ఇవ్వాలని, పారదర్శక విధానం పాటించాలని వీసా అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. ఈ సమస్యకు వీలైనంత త్వరగా పరిష్కారం లభించాలని ఆశిద్దాం.

# పూరీ జగన్నాథ రథయాత్రలో అపశృతి



పూరీ శ్రీ జగన్నాథ రథయాత్రలో అపశ్రుతి చోటుచేసుకుంది. ఆలయం వద్ద తలెత్తిన తొక్కిసలాటలో ముగ్గురు భక్తులు ప్రాణాలు కోల్పోగా, మరో 50 మందికి పైగా గాయపడ్డారు. శనివారం రాత్రి నుంచి ఆదివారం తెల్లవారుజామున వరకు జరిగిన ఈ దుర్ఘటన యాత్రలో పాల్గొన్న వేలాది మంది భక్తుల్లో కలకలం రేపింది.పూరీ జిల్లా కలెక్టర్ సిద్ధార్థ్ శంకర్ వెల్లడించిన వివరాల ప్రకారం, శనివారం జగన్నాథ రథయాత్ర అనంతరం రథాలు గుండిచా ఆలయం సమీపంలోని శారద బలి వద్దకు చేరుకున్నాయి. ఆదివారం ఉదయం 4:20 గంటల సమయంలో రథాలపై ఉన్న జగన్నాథ స్వామి, బాలభద్రుడు, సుభద్రమ్మ దేవతల దర్శనార్థం వేలాది మంది భక్తులు ఒకేసారి ముందుకు రావడంతో తొక్కిసలాట చోటుచేసుకుంది.ఈ దుర్ఘటనలో ప్రేమకాంత మొహంతి (80), బసంతి సాహూ (36), ప్రభాతి దాస్ (42) అనే ముగ్గురు మృతి చెందారు. 50 మందికి పైగా గాయపడగా, వారిలో 12 మందిని కటక్‌లోని ప్రత్యేక ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మిగిలిన గాయపడినవారికి పూరీలో ప్రాథమిక వైద్యం అందించి కొందరిని డిశ్చార్జ్ చేశారు.

**ప్రభుత్వ స్పందన**

ఘటనపై ఒడిశా మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విషాదకర ఘటనపై ఉన్నత స్థాయి విచారణ చేపట్టాలని ఆదేశించారు. భద్రతా లోపాలపై స్పష్టత రావాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

**భారీగా భక్తుల రాక**

పూరీ రథయాత్రకు శనివారం భారీగా భక్తులు తరలివచ్చారు. అధిక ఉష్ణోగ్రతలు, జన సమూహం, మౌలిక వసతుల లోపం వంటి సమస్యలు భక్తులకు తీవ్ర ఇబ్బందులు కలిగించాయి. దాదాపు 750 మంది భక్తులు అలసట, డీహైడ్రేషన్ కారణంగా అస్వస్థతకు గురవ్వడంతో వారిని సమీప ఆసుపత్రులకు తరలించారు.భద్రతా బలగాలు తక్షణమే స్పందించి గాయపడినవారిని ఆస్పత్రులకు తరలించగా, పరిస్థితిని సమర్థంగా నియంత్రించాయి. రథయాత్రకు ముందస్తు ఏర్పాట్లలో ఉన్న లోపాలపై ఇప్పుడు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. భవిష్యత్‌లో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని భక్తులు, ప్రజా ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు.

# ఆళ్ల నాని.. పొలిటికల్ గేమ్ ఎలా ఉంది ..!



ఆళ్ల నాని... మాజీ మంత్రి, మాజీ వైసీపీ నాయకులు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీలో ఉన్నారు. అయితే ఆయన ఇప్పుడు ఏం చేస్తున్నారు? ఎలా ముందుకు వెళ్తున్నారు? అనేది ఆసక్తిగా మారింది. గెలిచిన నాయకులే కాదు, ఓడిన నాయకుల పనితీరుపై కూడా ఇటీవల కొన్ని సర్వేలు వచ్చాయి. ఇలాంటి వారిలో సౌమ్యుడుగా పేరుందిన నాని పరిస్థితిపై కూడా కొన్ని సర్వే సంస్థలు నివేదికలు ఇచ్చాయి. వీటి ప్రకారం ఆళ్ల నాని పరిస్థితి ఇప్పుడు ఎట్లా ఉంది అంటే ఆయన టిడిపిలో చేరినా, టిడిపి తరఫున బయటకు రాలేకపోతున్నారు.టిడిపి జెండా పట్టుకొని ప్రజల్లోకి తిరగలేకపోతున్నారు. టిడిపి తరఫున ఒక కార్యక్రమాన్ని కూడా నిర్వహించలేని పరిస్థితిలో ఉన్నారు. గతంలో సుదీర్ఘకాలం రాజకీయంగా.. టిడిపికి ఆయనకు మధ్య ఉన్న విభేదాలు ఇప్పటికీ అంతర్గతంగా కొనసాగుతూనే ఉన్నాయని అంటున్నారు. ఆయన టిడిపిలో చేరడానికి ముందు కొందరు నాయకులు ఆయనను వ్యతిరేకించిన విషయం తెలిసిందే. అయినప్పటికీ చంద్రబాబు ఆయనను స్వాగతించారు. అయితే ఇప్పుడు ఆ పరిస్థితి కనిపించడం లేదు. నాయకులు సర్దుకుపోతారని చంద్రబాబు అనుకున్నా క్షేత్రస్థాయిలో మాత్రం ఆ పరిస్థితి లేకుండా పోయింది.దీనికి కారణం అంతర్గతంగా నెలకొన్న విభేదాలేనని అందరూ చెబుతున్న మాట. మరోవైపు రాజకీయంగా ఆళ్ల నాని గ్రాఫ్ కూడా తక్కువగానే ఉందని సర్వేలు తేల్చి చెప్పా యి. 2019లో విజయం దక్కించుకున్నప్పటికీ ఆయన గత ఏడాది ఎన్నికల్లో మాత్రం ఘోర పరాజయం పాలయ్యారు. వ్యక్తిగతంగా ఓటు బ్యాంకు ఉందని ఆయన అంటున్నా.. అంత లేదనేది సర్వేలు తేల్చి చెప్తున్నాయి. వ్యక్తిగతంగా ఓటు బ్యాంకు ఉంటే ఆ రేంజ్ వేరుగా ఉంటుందని, కానీ వ్యక్తిగతంగా ఓటు బ్యాంకు లేకుండా పోవడం వల్లే ఆళ్ల నాని పరిస్థితి ఇబ్బందిగా మారిందని అంటున్నారు. ఇక ప్రజలు ఏం కోరుకుంటున్నారు? అంటే ఆళ్ళ నాని విషయాన్ని పెద్దగా ఎవరూ పట్టించుకోవడం లేదనేది సర్వే పేర్కొంది.ఈ విషయం ప్రముఖ సర్వే సంస్థ చెప్పింది కాబట్టి పుంజుకోవాల్సిన అవసరం ఉంది. అంతేకాదు ప్రజలను కలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఆయన నిజంగానే టిడిపి నాయకుడిగా ఎదగాలి అనుకుంటే పథకాలను ప్రచారం చేయాలి. ప్రజల్లోకి వెళ్లాలి. పార్టీ తరఫున యాక్టివ్ గా కూడా ఉండాలి. కార్యకర్తలను ముందుండి నడిపించాలి. చేయాల్సింది చాలా ఉంది. కానీ, కండువా మార్చుకోవడం తేలిగ్గానే అయిపోయిన పార్టీ కార్యక్రమాల విషయంలో మాత్రం నాని మౌనంగా ఉంటున్నారు. తనకు ఏమీ పట్టనట్టే వ్యవహరిస్తున్నారు. ఇది ఆయన భవిష్యత్తుకు ప్రమాదకర సంకేతాలను ఇస్తుందన్నది సర్వేలు చెబుతున్న మాట. మరి దీన్ని బట్టి ఆయన పుంజుకుంటారా లేదా అనేది చూడాలి.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

# సన్యాసమే చివరకు?

వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో నారాయణ స్వామి యాక్టివ్ గా ఉన్నారు. మంత్రిగా ఐదేళ్ల పాటు కొనసాగారు. అయితే ఎక్సైజ్ శాఖ మంత్రిగా వ్యవహరించిన నారాయణస్వామి మద్యం స్కామ్ కేసు విచారణ జరుగుతున్న సమయంలో ఆయన పత్తా లేకుండా పోయారు. అసలు పార్టీలో ఆయన ఉన్నారా? లేదా? అన్న అనుమానం కలుగుతుంది. నారాయణస్వామి మంత్రిగా ఉన్నప్పుడు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తో పాటు లోకేశ్ మిగిలిన కీలక నేతలందరిపై విమర్శలు చేస్తూ వచ్చే వారు. జగన్ మంత్రివర్గంలో నారాయణస్వామి ఐదేళ్ల పాటు కొనసాగడానికి వెనక కూడా ఆయన సామాజికవర్గంతో పాటు చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి సన్నిహితుడిగా ఉండటమే కారణం.

**ఐదేళ్లు మంత్రిగానే...**

కళత్తూరు నారాయణ స్వామి కాంగ్రెస్ పార్టీలో రాజకీయాల్లోకి వచ్చార. 1994, 1999లో సత్యవేడు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిపాలయ్యారు. 2004లో తొలిసారి అసెంబ్లీకి ఎన్నికయ్యారు. ఆయన 2009లో సత్యవేడు నియోజకవర్గం నుండి ఓడిపోయారు.. 2014, 2019 శాసనసభ ఎన్నికల్లో గంగాధరనెల్లూరు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిచారు. 2019లో అధికారంలోకి వచ్చిన తర్వాత వై.ఎస్. జగన్ మంత్రివర్గంలో 2019 జూన్ 8న ఉప ముఖ్యమంత్రిగా, ఎక్సైజ్, కమర్షియల్ ట్యాక్స్ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఐదేళ్ల పాటు ఉప ముఖ్యమంత్రిగా వ్యవహరించారంటే జగన్ ఆయనకు ఎంత ప్రాధాన్యత ఇచ్చారో అర్థమవుతుంది.

**పోటీ చేయకుండానే...**

నాడు చంద్రబాబుపై విరుచుకుపడిన నారాయణస్వామి గత ఏడాది నుంచి పత్తా లేకుండా పోయారు. తాజాగా తిరుపతిలో జరిగిన వైసీపీ కార్యక్రమంలో కనిపించారు. కానీ పెద్దగా యాక్టివ్ గా లేరు అయితే 2024 ఎన్నికల్లో నారాయణస్వామికి చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గంలో పోటీ చేయాలని పార్టీ నాయకత్వం కోరినప్పటికీ అందుకు ఆయన అంగీకరించలేదు. గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో ఆయన కుమార్తెకు టిక్కెట్ ఇచ్చారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గం వైసీపీ నేతలు నారాయణస్వామికి టిక్కెట్ ఇవ్వవద్దంటూ గట్టిగా పట్టుబట్టడంతో జగన్ ఆయనను పక్కన పెట్టారు. అయినా కుమార్తెకు టిక్కెట్ ఇవ్వడంతో కొంత శాంతించిన నారాయణస్వామి ఆమె గెలుపు కోసం పనిచేసినాఫలితం లేకుండా పోయింది. తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని విజయం వరించింది.

**లిక్కర్ స్కాం పై విచారణ జరుగుతున్న సమయంలో...**

అయితే ఆంధ్రప్రదేశ్ లో లిక్కర్ స్కామ్ పై విచారణ జరుగుతున్న సందర్భంగా నారాయణస్వామి మౌనంగా ఉండటం ఇప్పుడు చర్చనీయాంశమైంది. అయితే నారాయణస్వామి ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత అమెరికాలో ఉంటున్న తన కుమార్తె వద్దకు వెళ్లి వచ్చారని, నియోజకవర్గం క్యాడర్ కు కూడా దూరంగా ఉంటున్నారని చెబుతున్నారు. లిక్కర్ స్కామ్ విచారణ జరుగుతున్న సమయంలో ఐదేళ్ల పాటు ఆ శాఖకు మంత్రిగా వ్యవహరించిన నారాయణస్వామి మౌనం ఇప్పుడు అధికార పార్టీకి వరంగా మారింది. అయితే ఇక నారాయణ స్వామి రాజకీయాల నుంచితప్పుకునే ఛాన్స ఉందంటున్నారు. రాజకీయ సన్యాసం వైపు స్వామి అడుగులు వేస్తున్నారన్న టాక్ బలంగా వినిపిస్తుంది.

# పురుషుల్లో సంతాన భాగ్యానికి అవరోధాలు ఇవి..!

**జీవనశైలి, ఆహార అలవాట్ల ప్రభావం కీలకం**

**రోజువారీ వ్యాయామం చేయడం వల్ల మంచి ఫలితం**

**ఒత్తిడి, అధిక, తక్కువ బరువు లేకుండా చూసుకోవాలి**



కొత్తగా పెళ్లయిన వారు, పిల్లల కోసం ప్లాన్ చేసుకుంటున్న వారు తమ లైంగిక ఆరోగ్యం గురించి ముందుగా సమగ్రంగా తెలుసుకోవడం మంచిది. గతంతో పోలిస్తే సంతాన సాఫల్యత సామర్థ్యం గణనీయంగా తగ్గుతూ వస్తోంది. కొందరికి పెళ్లయిన వెంటనే సంతానం కలుగుతుంటే, కొందరు ఏళ్ల తరబడి వేచి చూడాల్సి వస్తుంది. దీనికి ఎన్నో కారణాలు ఉండి ఉండొచ్చు. ముఖ్యంగా నేటి జీవనశైలి, ఆహారం అలవాట్లు ప్రధాన కారణంగా ఉంటున్నాయి. పురుషుల్లో సంతాన భాగ్యానికి అడ్డు పడుతున్న అంశాల గురించి ఇక్కడ చూద్దాం.

**ఆరోగ్యకరమైన జీవనశైలి**

పురుషుల్లో వీర్యకణాలు ఆరోగ్యంగా, చురుగ్గా ఉన్నప్పుడే సంతాన సాఫల్యత అవకాశాలు పుష్కలంగా ఉంటాయి. వీర్యం నాణ్యతపై జీవనశైలి ప్రభావం ఉంటుంది. అందుకని పోషకాహారం, సమతులాహారం, తగినంత నీరు తీసుకోవాలి. మద్యపానం, పొగతాగడం, ఇతర చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి.

**ఒత్తిడి:** తీవ్ర ఒత్తిడి కూడా సంతానానికి అడ్డుగోడగా వ్యవహరిస్తుంది. హార్మోన్ల ఉత్పత్తి, వీర్య ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. వ్యాయామం, మెడిటేషన్, యోగా ద్వారా ఒత్తిడిని తొలగించుకోవచ్చు. మనసుకు ఉల్లాసాన్నిచ్చే వ్యాపకాలకు ప్రాధాన్యం ఇవ్వాలి.

**బరువు**

శరీర బరువు కూడా కీలక పాత్ర పోషిస్తుంది. అధిక బరువు, అదే సమయంలో తక్కువ బరువు ఉండకూడదు. ఈ విషయంలో న్యూట్రిషనిస్ట్ సలహా తీసుకోవడం మంచిది.

**కాలుష్యం**

పర్యావరణ కాలుష్య ప్రభావం కూడా సంతాన సాఫల్యతపై ఉంటుంది. అధిక వేడికి ఎక్కువ సమయం పాటు గురికాకుండా చూసుకోవాలి. పురుగు మందులు, మెటల్స్ ప్రభావం పడకుండా జాగ్రత్త పడాలి. గాలి కాలుష్యం ప్రభావం తగ్గించుకునేందుకు అధిక రక్షణనిచ్చే ఫేస్ మాస్క్ వాడాలి.

**వ్యాయామాలు:** క్రమం తప్పకుండా వ్యాయామాలు చేయడం వల్ల జీవక్రియలు మెరుగ్గా ఉంటాయి. లైంగిక సామర్థ్యం కూడా పెరుగుతుంది. శరీరంలోని వ్యర్థాలు బయటకు వెళ్లిపోవడమే కాకుండా, వ్యాధి నిరోధక శక్తి బలపడుతుంది. ఇది కూడా సంతాన సాఫల్యతను మెరుగుపరుస్తుంది. దీనికితోడు వైద్యుల దగ్గరకు వెళ్లి ఏవైనా అవరోధాలు ఉన్నాయేమో నిర్ధారించుకోవాలి.

# మధ్యాహ్నం తిన్న వెంటనే నిద్ర వస్తోందా..? ఇలా చేస్తే చాలు!

**ఈ సమస్యను నిర్లక్ష్యం చేయడం మంచిది కాదు**

**తీసుకునే ఆహారంలో మార్పులు చేసుకోవాలి**

**హెవీగా తినకుండా, పీచుకు ప్రాధాన్యం ఇవ్వాలి**


ఉదయం టిఫిన్ చేసిన తర్వాత ఉద్యోగ, వృత్తి, వ్యాపార జీవితం మొదలవుతుంది. మధ్యాహ్నం 12 గంటలు దాటిన తర్వాత నుంచి కడుపులో ఆకలి అనిపిస్తుంటుంది. దీంతో లంచ్ చేసే సమయం కోసం మనసు ఎదురు చూస్తుంటుంది. తీరా లంచ్ సమయం రాగానే కడుపునిండా తినేస్తాం. ఇక ఆ తర్వాత నుంచి నిద్ర పాట్లు మొదలవుతుంటాయి. కళ్లు మూతలు పడుతుంటాయి. సాధారణంగా ఎక్కువ మందికి ఇలాంటి అనుభవమే ఎదురవుతుంటుంది. అలా కొంత సమయం పాటు నిద్ర వేధిస్తుంటుంది.

తిన్న తర్వాత తిరిగి ఉత్సాహంగా పనిచేసుకునేట్టు ఉండాలి కానీ, ఈ నిద్ర గొడవ ఏంటిరా బాబూ? అని బాధపడే వారుంటారు. తిన్న తర్వాత నిద్ర వస్తుంటే దీన్ని పోస్ట్ ప్రాండియల్ సోమ్నోలెన్స్ అంటారు. అంటే ఫుడ్ కోమాగా దీన్ని చెబుతారు. ఎందుకని ఇది వస్తుంటుంది? దీనికి కారణాన్ని పరిశీలిస్తే శరీరం తిన్న తర్వాత మరింత సెరటోనిన్ ను ఉత్పత్తి చేస్తున్నట్టు పరిశోధనల్లో తేలింది. సెరటోనిన్ అనేది న్యూరోట్రాన్స్ మీటర్. నిద్ర, మూడ్ ను ఇది ప్రభావితం చేస్తుంటుంది. తిన్న తర్వాత ఇలా నిద్ర రావడం అన్నది అనారోగ్యం ఏమీ కాదు. కాకపోతే తిన్న తర్వాత పని చేయాల్సి ఉంటే పెద్ద అడ్డంకిగా మారుతుంది. దీన్ని అధిగమించేందుకు కొన్ని మార్గాలు ఉన్నాయి.

**పరిమాణం**

లంచ్ లో భాగంగా తీసుకునే ఆహార పరిమాణంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం. ముఖ్యంగా హెవీగా (అధికంగా) తినకూడదు. సరిపడానే తినాలి. కొంత వెలితిగా తింటే మరీ మంచిది. పనిచేస్తూ అస్సలే తినొద్దు. దీనివల్ల ఎంత తింటున్నామన్నది పట్టింపు ఉండదు. ఉదయం బ్రేక్ ఫాస్ట్ ను మిస్ చేసుకోవద్దు. ఉదయం ఏమీ తినకపోయినా, మధ్యాహ్నం ఎక్కువగా తినాల్సి వస్తుంది. దాంతో నిద్ర ముంచెత్తుతుంది.

**మెనూ**



ఆహారంలో భాగంగా ఏమి తింటున్నామనేది కూడా ముఖ్యమే. ప్రొటీన్, కార్బోహైడ్రేట్స్ తో పోలిస్తే ఫ్యాట్ ఎక్కువగా ఉంటే దాన్ని జీర్ణం చేసుకోవడానికి శ్రమ పడాల్సి వస్తుంది. కనుక లంచ్ లో భాగంగా అధిక కొవ్వుతో ఉండే వాటికి దూరంగా ఉండాలి. ఇక అధిక కార్బోహైడ్రేట్స్ ఉన్న ఆహారంతోనూ ఇదే సమస్య ఎదురవుతుంది. కనుక పీచుతో కూడిన సమతులాహారం, పండ్లు, కూరగాయలతో కలిపి తీసుకోవాలి.

ముడి ధాన్యాలు మంచివి. పీచుతో ఉన్న వాటి వల్ల తిన్న వెంటనే రక్తంలోకి గ్లూకోజ్ ఒకేసారి విడుదల కాదు. లంచ్ లో భాగంగా షుగర్ తో కూడిన డ్రింక్స్ ను తాగొద్దు. వాటివల్ల కూడా రక్తంలో గ్లూకోజ్ పెరిగిపోతుంది. లంచ్ కు ముందు ఆల్కహాల్ ను సైతం తీసుకోవద్దన్నది నిపుణుల సూచన. లంచ్ ను ఎప్పుడూ బయట తినడం కాకుండా, ఇంటి ఆహారాన్నే తీసుకోవాలి.

**రాత్రి నిద్ర**

ఇక రాత్రి మంచి నిద్రపోయేలా జీవన చర్యల్లో మార్పు చేసుకుంటే, అప్పుడు కూడా మధ్యాహ్నం తిన్న తర్వాత నిద్ర వచ్చే సమస్య కనిపించదు. రాత్రి నిద్ర మంచిగా పోవడం వల్ల హార్మోన్ల విడుదల చక్కగా ఉంటుంది. జీవక్రియలు చురుగ్గా మారతాయి. దాంతో మధ్యాహ్నం నిద్ర సమస్య ఉండదు. నిద్ర లేమి వల్ల శరీరంలో గ్రెలిన్ పెరిగిపోతుంది. ఈ హార్మోన్ మెదడుకి బాగా ఆకలితో ఉన్నట్టు సంకేతాలు పంపిస్తుంది.

**మధుమేహం ఉన్నా అంతే..**

ఇక తిన్న వెంటనే నిద్ర కుమ్మేస్తుంటే, ఆహారంలో మార్పులు చేసుకున్న తర్వాత కూడా ఇందులో మార్పు లేకపోతే.. అప్పుడు మధుమేహం ఉందేమో ఓసారి పరీక్షలు చేయించుకోవాలి.

## కంగనా శర్మ ఇన్‌స్టాగ్రామ్‌పై మండిపడ్డారు



# ప్యారడైజ్ లో 40 కి చొక్కా కొన్నవాడిని నేను!



నేడు స్టార్ డైరెక్టర్లగా రాణిస్తున్న వారంతా ఇండస్ట్రీలో కష్టపడి ఎదిగిన వారే. అసిస్టెంటెడ్ డైరెక్టర్లగా, రైటర్లగా రకరకాల విభాగాల్లో పనిచేసి టాప్ డైరెక్టర్లగా రాణిస్తున్నవారెంతో మంది. అలాంటి వాళ్లలో బాబి అలియాస్ కె.ఎస్ రవీంద్ర ఒకరు. – పవర్– సినిమాతో దర్శకుడిగా పరిచయమైన బాబి ఎలాంటి హిట్లు ఇచ్చాడో చెప్పాల్సిన పనిలేదు. –జై లవకుశ–వెంకీ మామ–వాల్తేరు వీరయ్య–డాకు మహారాజ్– లాంటి విజయాలతో తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ ను క్రియేట్ చేసుకున్నాడు.

బాబి ప్రయాణం కూడా అసిస్టెంట్ గానే మొదలైంది. అయితే ఎదిగే క్రమంలో ఇండస్ట్రీలో చాలా ఇబ్బందులు ఎదుర్కున్న విషయం తెలిసిందే. బ్యాక్ గ్రౌండ్ లేని వాళ్లంతా ఈ రకమైన సమస్యలు ఎదుర్కోవాల్సిందే. కొంత మంది దర్శకులు తన తెలివి తేటలు వాడుకుని క్రెడిట కూడా ఇవ్వకుండా మోసం చేసిన వాళ్లు చాలా మంది ఉన్నారన్నారు. అయినా ఏ రోజు తాను ఎదురు ప్రశ్నించలేదని... తన పని తాను చేసుకుంటూ వెళ్లిపోవడంత తప్ప వాళ్ల నుంచి ఏదీ ఆశించలేదన్నాడు.శాంతంగా పనిచేసుకుంటూ వెళ్లిపోవడమే అలవాటు చేసుకున్నట్లు తెలిపాడు. స్టార్ డైరెక్టర్ కొరటాల శివ ను కూడా ఇండస్ట్రీలో ఇలా దోచుకున్న వారే. ఏకంగా తాను రాసిన కథతోనే తనకు తెలియకుండానే సినిమా తీసేసారని ఓ సందర్భంలో కొరటాల అన్నారు. ఇండస్ట్రీలో ఇలాంటి తెలివి దోపిడీలు అన్నవి జరుగుతూనే ఉంటాయి. అవతలి వారి ట్యాలెంట్ తొక్కేయాలని ఎంత మంది ఎన్నాళ్లు ఎదురు చూసినా? దానికి ఏదో ఒక రోజు ఫుల్ స్టాప్ పడుతుంది. అగ్ని పర్వతం బద్దలైతే సక్సెస్ రూపంలోనే ఆ బ్లాస్టింగ్ ఉంటుందని బాబి, కొరాటల చూసారు. అలాగే బాబి అసిస్టెంట్ డైరెక్టర్ గా ఉన్న సమయంలో ఆకలి కష్టాలు ఎదుర్కున్నట్లు తెలిపారు. వాటిని కష్టాలు అనడం కంటే స్వీట్ మెమోరీస్ గానే వాటిని భావిస్తానన్నారు. తాను ఎక్కిన ఏ మెట్టు మర్చిపోలేదని ప్రతీ మెట్టు ఎలా ఎక్కానో తనకు ఇప్పటికీ గుర్తుందన్నారు. ఇప్పుడు కోట్ల రూపాయాలు పారితోషికం అందుకుంటున్నా ప్యారడైజ్ లో 40 రూపాయలకు చొక్కా కొన్న రోజుల్ని ఎప్పటికీ మర్చిపోనన్నారు.

## అనసూయ భరద్వాజ్ బ్లూ కలర్‌లో చాలా అందంగా ఉంది



# తేజ్ సంబరాల తర్వాత ప్లాన్ ఏంటో..?




మెగా మేనల్లుడు సాయి ధరమ్ తేజ్ ప్రస్తుతం రోహిత్ డైరెక్షన్ లో సంబరాల యేటిగట్టు సినిమా చేస్తున్నాడు. భారీ బడ్జెట్ తో పీరియాడికల్ యాక్షన్ మూవీగా ఇది వస్తుంది. ఈ సినిమా లో ఐశ్వర్య లక్ష్మి కథానాయికగా నటిస్తుంది. సినిమా అనౌన్స్ మెంట్ రోజే ఒక అదిరిపోయే గ్లింప్స్ తో వచ్చిన సంబరాల యేటిగట్టు టీం ఆ తర్వాత ఎలాంటి అప్డేట్స్ ఇవ్వట్లేదు. సైలెంట్ గా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమాను ఈ ఇయర్ దసరా కానుకగా సెప్టెంబర్ 25న రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. తేజ్ సినిమా అంటే మెగా ఫ్యాన్స్ లో ఆసక్తి ఉంటుంది. మామయ్యలలో ఉన్న ఎనర్జీని కొనసాగిస్తూ సాయి తేజ్ చేస్తున్న ప్రాజెక్ట్ లు మెగా ఫ్యాన్స్ కి మంచి కిక్ ఇస్తాయి. ఇక తేజ్ సంబరాల యేటి గట్టు సినిమా సంథింగ్ స్పెషల్ గా ఉండబోతుందని అనిపిస్తుంది. సినిమాను కొత్త దర్శకుడు రోహిత్ నెక్స్ట్ లెవెల్ లో ప్లాన్ చేస్తున్నాడట. ఐతే ఈ సినిమా తర్వాత తేజ్ చేసే నెక్స్ట్ ప్రాజెక్ట్ ఏంటన్నది డీటైల్స్ బయటకు రాలేదు. ఈమధ్య యువ హీరోలంతా కూడా ఒక సినిమా సెట్స్ మీద ఉండగానే మరో సినిమా లేదా రెండు సినిమాలు లైన్ లో పెడుతున్నారు. పాన్ ఇండియా సినిమాలు చేసే స్టార్స్ సైతం ఒక దాని తర్వాత మరొకటి అనేలా లిస్ట్ రెడీ చేసుకుంటున్నారు. ఈ క్రమంలో తేజ్ మాత్రం తన ఫోకస్ అంతా కూడా సంబరాల యేటి గట్టు మీద మాత్రమే పెట్టాడు. ఆ తర్వాత సినిమా ఏంటి అన్నది డిసైడ్ చేయలేదు. తేజ్ కనీసం కథలు అయినా వింటున్నాడా లేదా అన్నది కూడా క్లారిటీ రాలేదు. సంబరాల యేటిగట్టు సినిమా పూర్తైన తర్వాతే తేజ్ తన నెక్స్ట్ సినిమా ప్రయత్నాలు మొదలు పెట్టే అవకాశాలు ఉన్నాయని తెలుస్తుంది. ఏది ఏమైనా తేజ్ ఇకమీదట కాస్త స్పీడ్ పెంచితే బాగుంటుందని ఫ్యాన్స్ కోరుతున్నారు. సంబరాల యేటిగట్టు సెప్టెంబర్ రిలీజ్ అయితే నెక్స్ట్ సినిమా వెంటనే సెట్స్ మీదకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తే బెటర్ అని భావిస్తున్నారు. మరి సాయి ధరం తేజ్ నెక్స్ట్ సినిమా విషయంలో ఏం ఆలోచిస్తున్నాడు అన్నది తెలియాల్సి ఉంది. తేజ్ సంబరాల యేటిగట్టు కూడా సెప్టెంబర్ రిలీజ్ అన్నారు కానీ ఆ టైం కు వస్తుందా లేదా అన్నది కూడా క్లారిటీ రాలేదు. సో సినిమా వాయిదా పడితే అది పూర్తయ్యే వరకు దాని మీదే సాయి తేజ్ ఫోకస్ ఉంటుందని చెప్పొచ్చు.